# రామాయణ పథం

## (ప్రశ్నోత్తర మాలిక)





కూర్పు

**సుధామ**

# రామాయణపథం

(ప్రశ్నోత్తర మాలిక)

## సుధామ

స్నేహితస్రవంతి
జి–12, సాదత్ టవర్స్, పద్మావతి అపార్ట్‌మెంట్స్
సలీంనగర్ కాలనీ, మలక్‌పేట, హైదరాబాద్–500 036

# RAAMAAYANA PATHAM

(Epic Ramayana in Prasnottara Maalika)

(Quiz Published in 'Andhra Bhoomi' Weekly)

by

**SUDHAMA**

Cell : 98492 97958

sudhama60@yahoo.com

**First Edition :** 2'JULY, 2018

Copies : 500

**Cover Design :** Sudhama

**D.T.P**

Manu Graphics

1-8-430/3/A, Chikkadpally

Hyderabad - 500 020

Cell : 93 93 83 40 50

**Printed at**

Venu Graphics

21-1-392, Nallakunta, Hyderabad

Cell : 92473 03783

**For Copies**

A. Usha Rani

Snehith Sravanti

G-12, Sadath Towers

Padmavathi Colony, Malakpet

Hyderabad - 500 036.

040-24545780

98482 76927 / 98492 97958

&

Navodaya Book House, Opp. Aryasamaj Mandir

Kachiguda X Roads, Hyderabad-500 027.

**Price :** Rs. 150/-



ప్రతిస్పందన

శుభమస్తు.

అయ్యా!

మీరు పంపిన "శ్రీరామాయణ ప్రథమం చదివి చాలా ఆనందించాను. కాండముల వరుసలో, శ్రీరామాయణమంతా స్మరించటానికి వీలుగా, మీరు తయారు చేసిన ప్రశ్నావళి బాగా ఉపకరిస్తుంది. ఆ ప్రశ్నలన్నింటికీ తప్పుతాకుండా జవాబు చెప్పగలిగేలా శ్రీ రామాయణం చదవాలని అనురక్తి పెంపొందిస్తుంది. చదివినది, ఎంత దృష్టి కేంద్రీకరించి చదివామన్నది, ఆత్మ పరిశీలనకి దోహదపడుతుంది.

మీరు మిగిలిన పురాణాలపై కూడా ఇట్టి ప్రయత్నం చేయాలని కోరుతూ,

బుధజన విధేయుడు

చాగంటి కోటేశ్వర శర్మ



# శ్రీరాముని దయచేతను...

వాల్మీకి విరచిత దివ్యచరితం శ్రీరామాయణం. మానవ జీవన సరళిని సక్రమమార్గంలో నడిపించే 'దిక్సూచి' రామాయణం.

తెలుగింటి పెళ్ళి శుభలేఖలపై సీతారాముల కళ్యాణచిత్రం. ఆ అన్యోన్య దంపతుల ఆశీర్వాదాన్ని అందుకునే శ్లోకం తప్పక ఉండాల్సిందే. రామాయణంపై ప్రవచనాలు ఎన్నిసార్లు విన్నా, ఈ మహాద్భుత గ్రంథాన్ని ఎన్నిసార్లు చదివినా, ప్రతిసారీ ఏదో సంగతి కొత్తగా అర్థమవుతుంది.

ఆబాలగోపాలాన్నీ ఆకట్టుకునేలా ఎన్నెన్నో కథలుగా, హరికథలుగా, నాటకాలుగా, సినిమాలుగా రామాయణం మళ్ళీ మళ్ళీ కనులముందుకు వస్తూనే ఉంది. అలరిస్తూనే ఉంది.

పాఠకులకి వినోదంతోపాటు విజ్ఞానమూ, సుజ్ఞానమూ కూడా అందించాలన్న నా తపన బాగా తెలిసిన మిత్రులు సుధామగారు. నేను ఆంధ్రభూమి వార, మాసపత్రికలకి ఇన్‌ఛార్జి ఎడిటర్‌గా ఉన్న 20 ఏళ్ళలోనూ దాదాపు పదిరకాల పజిల్స్‌ని విభిన్నంగా తయారుచేసి అందించారు. ఇంకా అందిస్తున్నారు. కవిగా, వక్తగా, రచయితగా సాహితీరంగంలో ఎంతో పేరున్నా ఆంధ్రభూమి పాఠకులకి మాత్రం 'పజిల్స్ సుధామ'గా ప్రియమైనవారు. ఒక్కవారం కూడా మిస్సవకుండా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ, సందర్భానికి తగ్గ పజిల్స్‌ని తయారుచేసి ఇస్తుంటే, సుధామగారికి దేవుడు రహస్యంగా రోజుకి 48 గంటలు

ప్రసాదించారేమో అనిపిస్తూ ఉంటుంది. అది ఎప్పటికీ నాకో ‘పజిల్’ అనుకోండి.

ఆ నిత్యనూతనోత్సాహంతోనే ఒకసారి ‘రామాయణంపై పజిల్ వేద్దామా?’ అని అడిగారు సుధామ. ఆంధ్రభూమి వార, మాసపత్రికలు నా మానస పుత్రికలు. రెండుకళ్ళనీ సమానంగా చూడాలి కదా. మరైతే ఒకదాంట్లో మహాభారతం కూడా వేద్దాం అన్నాను. ఇంకేముంది? ఆగ్నికి ఆజ్యం పోసినట్టే! వారం తిరక్కుండా నాలుగు వారాలకి సరిపడా పజిల్స్ అందించేశారు. ఒకనాటి ‘తెలివి ఎవరి సొత్తు’ నుంచి ఇప్పుడు వస్తున్న పదబంధపారిజాతం వరకూ సుధామ తయారుచేసిన పజిల్స్ అన్నీ ఒక ఎత్తు. రామాయణపథం ఒక్కటి ఒకెత్తు. మొదలుపెట్టినప్పటినుంచీ చివరిదైన 88వ వారం వరకూ పాఠకుల నుంచి స్పందన అపూర్వం. వందలకొద్దీ కూపన్లు వచ్చేవి. ఈ పజిల్ నింపడానికి వాల్మీకి రామాయణాన్ని ఆమూలాగ్రం చదువుతున్నాం అంటూ లెక్కలేనన్ని ఉత్తరాలు, ఫోన్లు.

ఆధ్యాత్మికమైనా, మామూలు పజిలైనా సుధామ మార్క్ తెలిసిపోతూ ఉంటుంది. పజిల్ ప్రేమికులని రామాయణ పథగాములుగా తయారుచేయ గలిగారు సుధామ. రామాయణ పథం పుస్తక రూపంలో వస్తున్నందుకు సంతోషంగా ఉంది. పజిల్ రూపకర్తగా కష్టం సుధామగారిదైనా, శ్రీరాముని దయవల్ల, ఇష్టంగా దాన్ని ప్రచురించి నేనూ, పూరించి మా పాఠకులూ ధన్యులమయ్యాం.

త్వరలోనే మహాభారత పథం కూడా పూర్తిచేసేసి, పుస్తకంగా తేవాలని ఆశిస్తూ, సుధామగారికి మనస్ఫూర్తిగా అభినందనలు, కృతజ్ఞతలు.

**ఎ.ఎస్.లక్ష్మి**
అసిస్టెంట్ ఎడిటర్
ఆంధ్రభూమి వారపత్రిక, మాసపత్రిక



# ప్రయోగంగా మొట్టమొదటి రామాయణ ప్రశ్నోత్తరమాలిక

ఈ లోకంలో రామాయణం జీవనది. ఎన్నెన్ని సీతారామకథలు, గాథలు, వృత్తాంతాలు, ఉపాఖ్యానాలు, గేయాలు, కావ్యాలు, నాటకాలు, పాటలు!... అసలు రామాయణామృతాన్ని గ్రోలని, ఆస్వాదించని కళారూపం, సాహిత్య ప్రక్రియ లేదనటం అతిశయోక్తి కాదు. జన్మ సంస్కారలోపమేదైనా గాఢంగా ధిక్కరిస్తూ ఉంటే తప్ప కవి అన్నవాడు రామాయణాన్ని ఏదో తీరున రాయాలని ఉత్సహిస్తూనే ఉంటాడు. కళాకారుడన్నవాడు ఏదో రూపంలో పలకాలని గళం విప్పుతూనే ఉంటాడు.

రామాయణం ఒక విజ్ఞానఖని. తవ్వుకున్నవానికి తవ్వుకున్నంత! అదొక జ్ఞానగంగ. చేదుకొన్నవానికి చేదుకొన్నంత. గుండె పండినా రామకథే. కడుపు మండినా రామాయణమే! ఆ కథామూలంలో ఉన్న 'మానవజీవుని వేదన' అనే కూకటివేరు బలం అది! ప్రపంచ సాహిత్యంలో తలమానికంగా నిలచిన ఆ ఇతిహాసకావ్యసారంలో వున్న చైతన్యధార చిరంతనం. సనాతనం.

మనిషి సరళ జీవనగమనం సాగించటానికీ, ఉన్న స్థితి నుండి ఉన్నతస్థితికి చేరడానికీ, కర్తవ్య నిర్వహణమే ధర్మాచరణం, ధర్మపరిరక్షణ అనే తెలివిడిని పొందటానికీ, కొన్ని ఉన్నతమైన, ఆచరణయోగ్యమైన భావనల్ని శ్రీరామాయణం అందిస్తున్నది. మనిషిగా తాను నడుస్తూ మనల్ని ఇలా నడవండి అని నడిపిస్తూ మార్గదర్శి అయిన వాడు శ్రీరాముడు. 'మంచీ చెడూ' చట్రాల్ని

విచ్ఛేదం చేయమని సూచించి మనకు ఆవశ్యకమైన జీవన విధానంలోని రహస్యాన్ని ఆవిష్కరించాడు.

ఈనాటి యువతరానికి, రేపటి పౌరులకు ఇవన్నీ పట్టవు అనే అపప్రథ ఒకటి ఉన్నది. ఈ నాటి సమాజం 'వై' జెన్‌ని చూస్తోంది. 'లివ్‌నౌ' జెన్‌ని చూస్తోంది. శాస్త్ర సాంకేతికరంగాల్లో విజ్ఞాన ప్రతిభలో ఈ యువ తరంగం అద్భుత విజయాలు సాధిస్తున్నది. అలాంటి మేధావి యువత మనిషిని గురించి మనిషికీ, తనను గురించి తనకూ కొత్త సత్యాల్ని తెలివిడిచేసే మహాకావ్యాంశాల్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తుంది? చేయదు, చేయటం లేదు. కావలసిందల్లా - విషయాన్ని ఈ సందర్భానికి తగినట్లు చెప్పటం. అన్నిటా కొత్తదనం కావాలి. 'బ్రివిటీ' 'నేటివిటీ', 'క్రియేటివిటీ'- వెంటనే అంగీకరింపబడే సన్నివేశంలో ఉన్నాం. వారికి ఆసక్తి ఉంది. రామాయణం వంటి గ్రంథాల్లోని సూక్ష్మాంశాల్ని తెలుసుకోవాలనే ఉత్సాహం ఉంది. ఆ ఆసక్తిని అభినివేశంగా, ఆ ఉత్సాహాన్ని అపేక్షగా, ఆరాధనగా - మార్చగలిగే ప్రక్రియ కావాలి. కొత్త ప్రయత్నం కావాలి.

ఇదిగో ఇదీ ఆ ప్రక్రియ! ఇదీ ఆ కొత్త ప్రయత్నం!

పాఠకుల సదాలోచనలకీ, సదాశయాలకీ, సాహిత్య సాంస్కృతిక వాంఛితాలకీ అనుగుణంగా, ఎప్పటికప్పుడు నవంనవంగా పఠనీయమైన విషయ సముచ్చయాన్ని అందిస్తున్న తెలుగువారపత్రిక - ఆంధ్రభూమి ఈ పూనికని చేపట్టింది.

88 వారాలు ధారావాహికగా ప్రచురణ పొందిన 'రామాయణపథం' ఇది. పజిల్ (ప్రవేశిక) రూపంలో- వాల్మీకాన్ని సంపూర్ణంగా, సమగ్రంగా అందించిన ఘనత సుధామ గారిది. ఇది ఒక అపురూపమైన, అపూర్వమైన రచన. తెలుగు సారస్వతంలో మొట్టమొదటి ప్రయోగాత్మక రూపవిశేషం! రామాయణ మహాకావ్య కృతికి - ఈ రీతిని ఆకృతి కల్పించిన సుధామ- సుప్రసిద్ధ జాతీయకవి, విమర్శకులు, సమీక్షకులు, ప్రత్యేక పదప్రహేళికల నిర్మాత, ప్రముఖ సాహితీవేత్త, మీదు మిక్కిలి ఉత్తమ వక్త!

ఈ గ్రంథంలోని మెరుపుల్లో మొదటగా చెప్పుకోవలసిన అంశం. క్రమోన్మీలనం. ఒకటినుండి 88 వరకూ ఉన్న పజిల్స్‌లోని విషయ సంగ్రహం- ఒక వరుసలో వాల్మీకి రామాయణ దర్శనాన్నిస్తుంది. రెండవ అంశం. దీనినుండి ఉద్భుదమైన సమగ్రత. ప్రతి పజిల్‌లోని 5 ప్రశ్నల్నీ వాటి సమాధానాల్నీ ఒక్కచోట చేర్చి, ఒకేసారి చదివితే, ఆరుకాండల శ్రీరామకథ కన్నులకు కట్టినట్టు మనల్ని అలరిస్తుంది. దీనికి కారణం - కథా క్రమంలోని ప్రధానఘట్టాలూ, సంభవాలూ

మరుగున పడకుండా - ప్రశ్నల్ని సంధించినప్పుడు పాటించిన ఔచిత్యం. సుధామ గారి సాహిత్య సంప్రదాయాల విజ్ఞతా, ఇలాంటి పజిల్స్ కూర్చటంలో వారికి గల అనన్య సామాన్యమైన అనుభవం -ఈ రచనా ప్రణాళికలో, నిర్మాణ కౌశలంలో వారికి మార్గదర్శకత్వం వహించాయి.

వ్యక్తిత్వ వికాసం - మాట ఈనాడు ఒక 'ఫ్యాషన్' మాట. చదువు విషయంలో ఒక పడికట్టు మాట! కానీ, 'వ్యక్తిత్వ నిర్మాణం' అసలు సిసలైన ఆవశ్యకత. అన్నిరంగాల్లో మనిషి సాధించవలసిన విజయాలకి ఆధారభూమిక ఈ వ్యక్తిత్వ నిర్మాణం. రామాయణంలో దీని సూత్రాలు ఉన్నై.

మనిషి దైనందిన చర్యల్లో, ప్రవర్తన రీతిలో, చిత్తవృత్తి ప్రతిఫలనంలో రామాయణ భావనలు చోదకశక్తి నిస్తాయి. అలాంటి వాటిని పట్టుకుని - ఈ పజిల్‌లో చేర్చారు సుధామగారు. ఉదాహరణకి

'ఉత్సాహోబలవా నార్య నాస్త్యుత్సాహాత్పరం బలం

సోత్సాహస్యహి లోకేషు నకించిదపి దుర్లభం' అన్న ప్రసిద్ధశ్లోకం 37వ పజిల్‌లో 5వ ప్రశ్నగా వచ్చింది.

అలాగే, కార్యసాధకుడికి కావలసిన నాలుగు లక్షణాలు - ధృతి, దృష్టి, మతి, దాక్ష్యం - ప్రస్తావన 47లో 3వ ప్రశ్నగా వచ్చింది.

రామాయణంలో పైకి కనిపించే గాథ పేరు, 'లో' కథ వేరు. ఈ 'లో' కథ - మన జాతి సంస్కృతీ సంప్రదాయాల్నీ, ఆచార వ్యవహారాల్నీ, మానవ సంబంధాల వైచిత్రినీ, మనస్తత్వ వైరుధ్యాల్నీ గర్భీకరించుకుని ఉంటుంది. వాటిని ఆకళింపు చేసుకుంటే - రామాయణం ఉత్తమ సంస్కారాన్ని ప్రోది చేస్తుంది. ఇలాంటి ప్రచోదకాల్ని ఈ పజిల్‌లో సంధానించటంలో సుధామగారి కర్తవ్యశ్రద్ధ కనిపిస్తుంది. ఒక్క ఉదాహరణ చెబుతాను. 27వ పజిల్‌లోని 1వ ప్రశ్న. 'దండకారణ్య సముదాయంలోకి ఋషుల మీద గౌరవంతో రాముడు ఏ రీతిగా ప్రవేశించాడు? ' అనేది. దీనికి సమాధానం -'ధనుస్సుకు కట్టిన నారి విప్పి' అనేది. ఎందుకిలా చేశాడు రాముడు? నారి సారించి బాణాల్ని పుచ్చుకుని ప్రవేశిస్తే - సంహారక్రియ సూచితమవుతుంది. ఇక్కడ శ్రీరాముడు వారి రక్షకు వచ్చాడు. వారి ఆశీస్సులకు వచ్చాడు. అదీ విశేషం. అదీ సంస్కృతి, సంప్రదాయాల జ్ఞానబోధ!

మనిషి ఎలా బతకాలో చెప్పింది రామాయణం. రామునిలా బతుకు అన్నది. కారణం అతను ఉత్తమ మానవుడు. మర్యాదాపురుషోత్తముడు. పదహారు ప్రధాన గుణసంపద, అదిగాక మరో నలభై ఎనిమిది సద్గుణ పార్శ్వాల్నీ

సంతరించుకున్న మానుషరూపి ఆయన! కనుక, మానవీయ సంబంధాల పరిరక్షణ, హృదయ స్పందనలలోని స్వచ్ఛ భావన- రాముని ప్రాథమిక సద్గుణాలు. 29లో 4వ ప్రశ్న చూడండి. పర్ణశాలని అద్భుతంగా నిర్మించి చూపిన సోదరునికి ఆలింగనమే కానుక! అలాగే, 58లో 2వ ప్రశ్న చూడండి. సీతాదర్శన ప్రియవార్త తెచ్చిన హనుమనూ ఆప్యాయంగా, ఆత్మీయంగా, ఆదరంగా, ప్రేమతో కౌగిలించుకున్నాడు రాముడు. ఇలా ఎన్నో అనర్ఘరత్నాల్ని సుధామగారు ఈ పజిల్‌లో పొదిగారు!

కొన్ని కొన్ని ఘట్టాల్లో, సంభవాల్లో కొన్ని కొన్ని కీలకాంశాల్నీ ఎంతో జాగరూకతతో ఇందులో ఇమిడ్చారు సుధామగారు. ఉదాహరణకి 3లో 5వ ప్రశ్న. 'పుత్రసంతానం కోసం దశరథుడు మొదటగా చేసిన యాగం ఏమిటి?' వెంటనే పుత్రకామేష్టి స్ఫురిస్తుంది. కానీ, అంతకంటే ముందు అశ్వమేథం జరిగింది. జరగాలి. దీన్ని ఆలోచింపజేస్తూ 'మొదటగా' అని ఊది పలకాల్సిన పదాన్ని ప్రశ్నలో నిలిపారు. ఇదీ -రచయిత అవగాహనమీద, చిత్తశుద్ధిమీద, పాఠకులకి తాను అందీయవలసిన విషయ పరిజ్ఞానంమీద, శ్రద్ధమీద ఆధారపడి వెలువడే కూర్పూ, నేర్పూ కూడా! అలాగే 7లో 4వ ప్రశ్ననీ చూడండి. గంగకి చాలా పేర్లున్నాయి. కానీ పాతాళంలో దాని పేరు 'భోగవతి'. ఏదో రాజధాని నగరంలా ధ్వనిస్తుంది. దీన్ని తెలుసుకోవాలి పాఠకుడు. అదీ -రచయితకు సమాచార వితరణపై గల సద్భావన!

మారొక్కమాట. ఈ పజిల్‌లో మొదటి నాలుగు ప్రశ్నలకీ- మూడేసి ప్రత్యామ్నాయాలు (ఛాయిస్‌లు) ఇచ్చారు. ఇవి ఇవ్వటంలో సుధామగారి ఆలోచనా, మననధారలోని కృషి ఎంతో అభినందనీయంగా ఉన్నాయి. వాటిల్లో సామ్యం ఉన్నట్లనిపించాలి. కానీ తేడా ఉండాలి. సరియైన సమాధానం ఉండాలి. ఇక్కడే సుధామగారి ఉపజ్ఞ నిష్యందసుధగా రచనలో జాలువారింది. పైన చెప్పిన 7లోని 4వ ప్రశ్న, 59లోని అన్ని ప్రశ్నలూ ఇలాంటివే!

'రామాయణ పథం'- ఒక సాహిత్యావసరాన్ని తీరుస్తున్న ప్రయోగాత్మక రచన! అంతేకాదు, ఈ నాటి యువతకూ, పెద్దవారికీ కూడా ఉత్తమ సంస్కారాన్ని లభింపజేసే సదాశయదీపికగా ఒక సామాజిక ఆవశ్యకతని తీరుస్తున్న సందేశాత్మక రచన! A Book for all and a book of all times!

సుధామగారికి అభినందనలతో-

శుభాకాంక్షలతో...

**-విహారి**

# కృతజ్ఞతలు

ఈ గ్రంథానికి కోరినంతనే తమ అమూల్యసందేశం ఆదరంతో అందించిన తెలుగువారి భక్తిజ్ఞానదీపం, శారదాజ్ఞానపుత్ర, ప్రవచన చక్రవర్తి **బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారికి** వినమ్ర ప్రణామాలు.

రామాయణం పట్ల ఈ తరం పాఠకులకు ఆసక్తిని, అనురక్తిని కలిగించి, పెంచాలనే సంకల్పంతో ఈ పజిల్‌ను తమ 'ఆంధ్రభూమి' వారపత్రికలో ఎనభై ఎనిమిది వారాలపాటు నిర్వహింపచేసిన ఆంధ్రభూమి యాజమాన్యానికీ, ముఖ్యంగా అసిస్టెంట్ ఎడిటర్ **శ్రీమతి ఎ.ఎస్.లక్ష్మిగారికి** ధన్యవాదాలు.

ఈ గ్రంథానికి తమ విలువైన పీఠికను సంతరించి ఇచ్చిన, ఆరువేల అయిదువందల పద్యాలలో రామాయణాన్ని "శ్రీ పదచిత్ర రామాయణము" పేరిట రచించిన ప్రముఖకవి, కథకులు, విమర్శకులు **శ్రీ విహారి (జె.ఎస్.మూర్తి) గారికి** హృదయపూర్వక ధన్యవాదాలు.

ఈ పుస్తకాన్ని అందంగా సంతరించిన మను గ్రాఫిక్స్ దంపతులు శ్రీమతి కుడుపూడి వరలక్ష్మి, శ్రీ కుడుపూడి భాస్కరరావు గార్లకు, అందంగా ముద్రించిన వేణు గ్రాఫిక్స్ వారికి ధన్యవాదాలు.

ఈ ప్రహేళికా రామాయణ గ్రంథం వెలువడాలని పట్టుదలతో ప్రోత్సహించిన సహధర్మచారిణి శ్రీమతి అల్లంరాజు ఉషారాణి, కుమారుడు చి॥స్నేహిత్, కోడలు చి॥సౌ॥ లక్ష్మీస్రవంతికి మనఃపూర్వక ఆశీస్సులు.

సదా మీ

**సుధామ**



# రామాయణపథం

(ఆంధ్రభూమి వారపత్రిక 18.12.2014 సంచికలో
పజిల్ ప్రారంభిస్తూ రాసిన ముందుమాట)

రామాయణం ఈ జాతి ఆదర్శం. మానవ జీవన ధర్మపథం. దైవలీలలు, మహత్తులుగా కాక, శ్రీరాముడు మానవుడిగానే జీవించిన కథయే వాల్మీకి మానవాళికి అందించిన రామాయణం. వాల్మీకి రామాయణం ఆధారంగా అందిస్తున్న ఈ ప్రహేళికలో పాల్గొని రామాయణం మీకు ఎంత తెలుసో తెలుసుకుంటూ, మరింతగా రామాయణ పథగాములు కావాలనే అభిలాషతో రూపొందించిన సరికొత్త పజిల్ ఇది.

ప్రతివారం అయిదు ప్రశ్నలకు మీరు సమాధానాలు ఇవ్వాలి. మొదటి నాలుగింటికి ఇచ్చిన మూడు సమాధానాలలో ఏది సరియైనదో సూచించాలి. అయిదవదానికి గడిలో సరియైన సమాధానం రాయాలి.

మీ పేరు, పూర్తి చిరునామాతో మేము ఇచ్చిన కూపన్‌లోనే తప్పులు, కొట్టివేతలు, దిద్దుబాట్లు లేకుండా సమాధానాలు రాసి పంపాలి. వాల్మీకి రామాయణమే వీటికి ఆధారం. మా దగ్గర వున్న కీసొల్యూషన్‌తో సరిగ్గా సరిపోయే సమాధానాలు వ్రాసినవారే బహుమతికి అర్హులు, సమాధానాల గురించి ఎలాంటి వాద ప్రతివాదాలు, ఉత్తరప్రత్యుత్తరాలు కుదరవు. సరియైన సమాధానాలు రాసినవారు ఎక్కువ మంది వున్నప్పుడు లాటరీ ద్వారా ముగ్గురిని ఎంపికచేసి బహుమతి సొమ్ము సమానంగా పంచడం జరుగుతుంది. గడువు తేది దాటివచ్చిన ఎంట్రీలు అంగీకరించబడవు.

(ఆల్ కరెక్ట్ విజేతలు ముగ్గురికి వారం వారం ఆంధ్రభూమి వారపత్రిక వారు బహుమతిగా 750 రూ.లు సరిసమానంగా పంచారు)

# 1

**1. శ్రీ రామాయణ మహాకావ్యంలోని మొదటి సర్గకు గల పేరేమిటి?**

(ఎ) సంక్షేపరామాయణం (బి) బోయగాథ

(సి) కావ్యావతరణం

**2. వాల్మీకి ఆశ్రమానికి సమీపంలో గల నది ఏమిటి?**

(ఎ) సరయూనది (బి) బ్రహ్మపుత్రానది

(సి) తమసానది

**3. క్రౌంచపక్షులలో బోయవాడు బాణంతో కొట్టినది దేనిని?**

(ఎ) ఆడపక్షిని (బి) మగపక్షిని

(సి) రెండింటినీ

**4. వాల్మీకి నోట శోకం శ్లోకమై వెలువడినప్పుడు ఆయన వెంటనున్న శిష్యుడెవరు?**

(ఎ) భరద్వాజుడు (బి) ఋష్యశృంగుడు

(సి) వదాన్యుడు

**5. శ్రీరామచంద్రుడుని గురించి మొదటిసారిగా వాల్మీకికి చెప్పిందెవరు?**

# 2

1. 'మహర్షీ నువ్వు పలికింది శ్లోకమే. నా సంకల్పమే నీ నోటి వెంట ఆ శ్లోకాన్ని పలికించింది. రామకథని కమనీయ కావ్యంగా చెప్పు' అని వాల్మీకికి చెప్పిందెవరు?

   (ఎ) విష్ణువు (బి) శివుడు

   (సి) బ్రహ్మ

2. రామాయణం రచించడానికి దర్భలు పరుచుకు కూర్చున్న వాల్మీకి ఆ దర్భల కొనలు ఎటువైపు ఉండేలా ఆసనం పరుచుకున్నాడు?

   (ఎ) దక్షిణం వైపు (బి) ఆగ్నేయం వైపు

   (సి) తూర్పు వైపు

3. వాల్మీకి రామాయణం మొత్తం ఎన్ని సర్గలుగా విభజింపబడింది?

   (ఎ) అయిదు వందలు (బి) ఆరు

   (సి) ఇరవై నాలుగు వేలు

4. వాల్మీకి మహర్షి తన కావ్యానికి 'రామాయణమ్', 'పౌలస్త్యవధమ్' అనే పేర్లు కాక పెట్టిన మూడో పేరు ఏమిటి?

   (ఎ) రఘువంశ చరితమ్ (బి) సీతాయాశ్చరితం

   (సి) దాశరథి మాహాత్మ్యం

5. రామాయణంలోని అయిదవ కాండ పేరేమిటి?

# 3

**1. అయోధ్య ఏ దేశానికి రాజధాని?**

(ఎ) విదర్భదేశం (బి) కోసలదేశం

(సి) అంగదేశం

**2. రాజ్యపాలనలో దశరథుడికి ఎంతమంది మంత్రులున్నారు?**

(ఎ) తొమ్మిదిమంది (బి) ఎనమండుగురు

(సి) నలుగురు

**3. ఋష్యశృంగుడనే ఋషి ఆధ్వర్యంలో దశరథుడు యజ్ఞం చేస్తాడనీ, యజ్ఞఫలంగా నలుగురు కుమారులు పుడతారనీ, కొందరు తపస్వులతో ముందే భవిష్యత్తు చెప్పిన మహర్షి ఎవరు?**

(ఎ) సనత్కుమార మహర్షి (బి) అగస్త్య మహర్షి

(సి) విశ్వామిత్ర మహర్షి

**4. ఋష్యశృంగుడు పెళ్ళాడిన శాంత తండ్రి పేరేమిటి?**

(ఎ) వామదేవుడు (బి) విజయానందుడు

(సి) రోమపాదుడు

**5. పుత్రసంతానం కోసం దశరథుడు మొదటగా చేసిన యాగం ఏమిటి?**

# 4

1. **"మహర్షీ! నా వంశవృద్ధి జరిగే యాగం చేయించండి" అని దశరథుడు ఎవరితో అన్నాడు?**

(ఎ) వశిష్ఠుడు (బి) ఋష్యశృంగుడు (సి) సనత్కుమారుడు

2. **దశరథుడికి హ్రీ,శ్రీ, కీర్తి వంటి ముగ్గురు భార్యలున్నారనీ, వారి యందు నలుగురు పుత్రులుగా జన్మించమనీ విష్ణువుని వేడుకున్నది ఎవరు?**

(ఎ) బ్రహ్మ (బి) శివుడు (సి) దేవతలు

3. **శ్రీరాముడు పుట్టినరోజే పుష్యమీ నక్షత్రంలో పుట్టినది ఎవరు?**

(ఎ) లక్ష్మణుడు (బి) భరతుడు (సి) శత్రుఘ్నుడు

4. **ఎన్ని సంవత్సరాలు కొడుకుల కోసం అలమటించి గొప్ప యజ్ఞం చేస్తే దశరథుడికి రాముడు జన్మించాడు?**

(ఎ) అరవై వేల సంవత్సరాలు (బి) అయిదువేల ఏండ్లు

(సి) పధ్నాలుగేళ్ళు

5. **యజ్ఞం పూర్తయ్యే సమయానికి వచ్చి, రక్తమాంసాలు చల్లి, విశ్వామిత్రుడి యజ్ఞవేదికను అపవిత్రం చేస్తూ వచ్చిన రాక్షసులెవరు?**

# 5

**1. రావణవధ కోసం దశరథతనయునిగా జన్మించిన విష్ణువు సేవకోసం వాయుదేవుని వల్ల జన్మించిన వజ్రకాయుడు ఎవరు?**

(ఎ) జాంబవంతుడు (బి) హనుమంతుడు (సి) సుగ్రీవుడు

**2. రామలక్ష్మణులు విశ్వామిత్రుణ్ణి అనుసరించి ధనుర్బాణాలతో, మొలకు ఖడ్గాలతో బయలుదేరినపుడు చేతులకు వేసుకున్న తొడుగులు దేని చర్మంతో చేసినవి?**

(ఎ) పులి (బి) ఎలుగుబంటి (సి) ఉడుము

**3. విశ్వామిత్రుని వెంట సరయూనది దక్షిణతీరానికి చేరడానికి రామలక్ష్మణులు ఎంత దూరం నడిచారు?**

(ఎ) ఒకటిన్నర యోజనాలు (బి) వందయోజనాలు

(సి) ఆరు యోజనాలు

**4. వెయ్యి ఏనుగుల బలంగల తాటక ఏ యక్షుడి కుమార్తెగా బ్రహ్మవరప్రసాదంతో జన్మించింది?**

(ఎ) సుకేతుడు (బి) సుమేరుడు (సి) సుబాహువు

**5. విశ్వామిత్రుడు రాముడికి ఉపదేశించిన ప్రధానమైన రెండు విద్యలు ఏమిటి?**

# 6

**1. భయంకర రూపంతో మనుషులను తినే మహాయక్షిణిగా తాటక కావడానికి ఎవరి శాపం కారణం అయింది?**

(ఎ) దూర్వాసుడు (బి) అత్రి

(సి) అగస్త్యుడు

**2. తాటకావనం దాటాక చూడగానే చెయ్యెత్తి నమస్కరించాలనిపించే దివ్యాశ్రమంగా రాముడు పేర్కొన్న ఆశ్రమం పేరేమిటి?**

(ఎ) విముక్తాశ్రమం (బి) కైలాసాశ్రమం

(సి) సిద్ధాశ్రమం

**3. కాశ్యపుడు– అదితి దంపతులకు విష్ణువు ఎలా జన్మించాడు?**

(ఎ) కుబ్జగా (బి) ప్రహ్లాదునిగా

(సి) వామనుడిగా

**4. యజ్ఞదీక్ష వహించిన విశ్వామిత్రులవారు ఆరురోజులు పాటించిన వ్రతం ఏమిటి?**

(ఎ) మౌనవ్రతం (బి) చండీవ్రతం (సి) అష్టలక్ష్మి వ్రతం

**5. రాముడు ప్రయోగించిన ఏ అస్త్రం కారణంగా మారీచుడు వంద యోజనాలు ఎగిరి, సముద్రంలో పడి, ప్రాణం పోకుండా బతికాడు?**

# 7

**1. విశ్వామిత్ర మహర్షి పితామహుడి పేరేమిటి?**

(ఎ) గాధి (బి) ఋచీకుడు

(సి) కుశనాభుడు

**2. భర్త మరణించాక సశరీరంగా స్వర్గానికి వెళ్ళిన విశ్వామిత్రుని అక్క పేరేమిటి?**

(ఎ) సత్యవతి (బి) మనోరమ

(సి) నళిని

**3. పర్వతరాజు అయిన హిమవంతుడికి ఎందరు కుమార్తెలు?**

(ఎ) ఇద్దరు (బి) అయిదుగురు

(సి) గంగ ఒక్కర్తెయే

**4. గంగానది పాతాళంలో ఏ పేరున ప్రవహిస్తోంది?**

(ఎ) మందాకిని (బి) భాగీరథి

(సి) భోగవతి

**5. సగర చక్రవర్తి ఇద్దరి భార్యల పేర్లేమిటి?**

# 8

**1. అశ్వమేధయాగం కోసం సగరుడు విడిచిన యాగాశ్వాన్ని అపహరించింది ఎవరు?**

(ఎ) కపిలముని (బి) దేవేంద్రుడు

(సి) అసమంజసుడు

**2. అంశుమంతుడి పినతండ్రులైన సగర పుత్రుల మేనమామ ఎవరు?**

(ఎ) వాసుకి (బి) యయాతి

(సి) గరుత్మంతుడు

**3. భగీరథుడు ఎవరి కొడుకు?**

(ఎ) వసువు (బి) దిలీపుడు

(సి) శంతనుడు

**4. శివ జటాజూటంలోకి దూకిన గంగ, జటలు సడలించాక ఎన్ని పాయలుగా ప్రవహించింది?**

(ఎ) మూడు (బి) అయిదు

(సి) ఏడు

**5. త్రిపథగ అంటే ఎవరు?**

# 9

**1. ఇంద్రుణ్ణి సంహరించగల పుత్రుడికి జన్మనివ్వాలనుకున్న దితి తపస్సు చేసిన క్షేత్రం పేరేమిటి?**

(ఎ) కుశప్లవనం (బి) మంధర పర్వతం

(సి) గోకర్ణం

**2. గౌతమ మహర్షి ఆశ్రమంలో చిరకాలంగా ధూళిలో పడివుండిన ఋషిపత్ని ఎవరు?**

(ఎ) అరుంధతి (బి) అహల్య

(సి) వేదవతి

**3. శతానంద మహర్షి ఏ మహారాజుకు పురోహితుడు?**

(ఎ) దశరథుడు (బి) రఘు మహారాజు

(సి) జనకుడు

**4. గౌతమ మహర్షి పెద్దకొడుకు పేరేమిటి?**

(ఎ) కుశుడు (బి) ప్రచేతసుడు

(సి) శతానందుడు

**5. వశిష్ఠుని వద్ద కామధేనువు అయిన గోవు పేరేమిటి?**

# 10

**1. తన తపస్సుతో శివుని నుండి అనేక దివ్యాస్త్రాలు వరంగా పొందిన కౌశికుడు వాటిని ప్రయోగించి ఎవరి ఆశ్రమాన్ని ఒకప్పుడు నాశనం చేశాడు?**

(ఎ) గౌతమాశ్రమం (బి) వశిష్ఠాశ్రమం

(సి) ఋష్యశృంగాశ్రమం

**2. వశిష్ఠుడి చేతిదండం పేరు?**

(ఎ) కార్ముకం (బి) ధర్మదండం

(సి) బ్రహ్మదండం

**3. జనకుని మందిరంలో వున్న శివధనుస్సును శివుని నుండి ముందుగా అందుకున్నది ఎవరు?**

(ఎ) కాపాలుడు (బి) పరశురాముడు

(సి) దేవరాతుడు

**4. శివధనుస్సు గల ఇనుపమందసానికి ఎన్ని చక్రాలున్నాయి?**

(ఎ) ఆరు (బి) ఎనిమిది

(సి) పదహారు

**5. మిథిల నుండి జనకుని దూతలు అయోధ్యకు ఎన్నవ రోజున చేరారు?**

# 11

**1. జనకుడి తమ్ముడి పేరేమిటి?**

(ఎ) మహారోముడు (బి) యుధాజిత్తు

(సి) కుశధ్వజుడు

**2. దశరథుణ్ణి పురోహిత పుత్ర మిత్ర మంత్రి సమేతంగా రమ్మని ఆహ్వానించడానికి జనకుడు పంపిన మంత్రిశ్రేష్ఠుని పేరేమిటి?**

(ఎ) సుదామనుడు (బి) శరభంగుడు

(సి) విశ్వానరుడు

**3. అయోధ్యా నగరాన్ని పరిపాలించిన మొదటి రాజు ఎవరు?**

(ఎ) నాభాగుడు (బి) ఇక్ష్వాకువు

(సి) వికుక్ష

**4. సీత కాక జనక మహారాజుకు మరొక కుమార్తె ఎవరు?**

(ఎ) ఎవరూ లేరు (బి) శ్రుతకీర్తి

(సి) ఊర్మిళ

**5. జనకుడి వంశానికి మూల పురుషుడి పేరేమిటి?**

# 12

**1. మిథిలా నగరాన్ని నిర్మించిన జనక వంశరాజు ఎవరు?**

(ఎ) నిమి (బి) ఉదావసువు

(సి) మిథి

**2. జనక మహారాజు ముత్తాతగారి పేరేమిటి?**

(ఎ) కీర్తిరాతుడు (బి) సుకేతుడు

(సి) మహారోముడు

**3. జనకుడి తండ్రి ఎవరు?**

(ఎ) కాశ్యపుడు (బి) మరీచి

(సి) హ్రస్వరోమ మహారాజు

**4. జనకుడి తమ్ముడైన కుశధ్వజుడు పరిపాలించిన నగరం పేరేమిటి?**

(ఎ) కేకయపురం (బి) కోసల నగరం

(సి) సాంకాశ్యపురం

**5. సీతారాముల వివాహం జరిగిన నక్షత్రం ఏది?**

# 13

**1.** **కుశధ్వజుడి పెద్దకుమార్తె మాండవికి ఎవరితో వివాహమయ్యింది?**

(ఎ) భరతుడు (బి) శత్రుఘ్నుడు

(సి) రావణుడు

**2.** **శత్రుఘ్నుని భార్య ఎవరు?**

(ఎ) మాండవి (బి) ఊర్మిళ

(సి) శ్రుతకీర్తి

**3.** **భరతుడి మేనమామ పేరేమిటి?**

(ఎ) యుధాజిత్తు (బి) దేవదుందుభి

(సి) కేకయుడు

**4.** **సీతారాముల వివాహం జరిగాక విశ్వామిత్రుడు ఎక్కడకు వెళ్ళిపోయాడు**

(ఎ) సిద్ధాశ్రమం (బి) హిమాలయాలు

(సి) స్వర్గానికి

**5.** **భార్గవరాముడి తండ్రి ఎవరు?**

# 14

1. **విశ్వామిత్రుడి సోదరికి పరశురాముడు వరుసకి ఏమవుతాడు?**

   (ఎ) తమ్ముడు (బి) మనుమడు

   (సి) మేనల్లుడు

2. **ఎక్కుపెట్టిన విష్ణుధనుస్సుతో పరశురాముడి దేనిని రాముడు నశింపచేసాడు?**

   (ఎ) గమనశక్తిని

   (బి) తపస్సు వలన సాధించిన ఉత్తమలోకాలను

   (సి) ఆశ్రమాన్ని

3. **విష్ణు ధనుర్భంగం అనంతరం పరశురాముడెక్కడికి వెళ్ళిపోయాడు?**

   (ఎ) జమదగ్ని ఆశ్రమానికి (బి) బ్రహ్మలోకానికి

   (సి) మహేంద్రగిరికి

4. **పరశురాముడు వెళ్ళిన తర్వాత రాముడు ఆ ధనుస్సును, బాణాన్ని ఎవరికి ఇచ్చి వేశాడు?**

   (ఎ) ఋచీకునకు (బి) కార్తవీర్యార్జునునకు

   (సి) వరుణునకు

5. **సాంగవేద నిష్ణాతుడైన రాముడు ఎందులో తండ్రిని మించియుండెను?**

# 15

1. ‘నువ్వు నా బహిఃప్రాణానివి, ఇక్ష్వాకు రాజ్యలక్ష్మి నన్ను వరించిందంటే నిన్నూ వరించినట్లే. అసలు నేను రాజ్యాన్నిగాని, రాజభోగాలనుగాని, చివరకు జీవితాన్నిగాని కోరుకుంటున్నానంటే అవన్నీ నీతో కలసి అనుభవించడానికే’ అని రాముడు ఎవరితో అన్నాడు?

   (ఎ) సీతతో (బి) లక్ష్మణుడితో (సి) కౌసల్యతో

2. అయోధ్యలో సందడి కారణం అడగగా “రేపు ఉదయం పుష్యమీ నక్షత్రంలో దశరథ మహారాజు రాముడికి పట్టాభిషేకం చేస్తున్నాడు” అని మంథరకు చెప్పిందెవరు?

   (ఎ) కౌసల్యవద్ద దాది (బి) కైకేయి (సి) ఒక రజకుడు

3. “రాముడు వంద సంవత్సరాలు పరిపాలించాక ఈ రాజ్యాన్ని భరతుడు పాలిస్తాడు. ఇక రాబోయే కాలమంతా మనకు శుభప్రదమే” అని మంథరతో అన్నదెవరు?

   (ఎ) శతృఘ్నుడు (బి) కైకేయి (సి) సుమిత్ర

4. ఎవరితో యుద్ధం చేసినప్పుడు ఇంద్రుడికి సహాయంగా దశరథుడు సైన్యంతో వెడుతూ కైకేయిని తనతో తీసుకువెళ్ళాడు?

   (ఎ) శంబరాసురుడు (బి) తారకాసురుడు

   (సి) మహిషాసురుడు

5. భరతుడు రాజయ్యాక మంథరకు దేనికి మేలిమి బంగారపుతొడుగు చేయిస్తానని కైకేయి అంది?

# 16

1. **"ఇచ్చిన మాటమీద నిలబడు" అని కైకేయి, దశరథుడితో– "పుణ్యాత్ముల చరిత్ర తలుచుకో" అంటూ, ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు తన కళ్ళను తానే పెరికి బ్రాహ్మణుడికి ఇచ్చిన ఏ రాజు గురించి ప్రస్తావన చేసింది.**

   (ఎ) అలర్కుడు (బి) ధృతరాష్ట్రుడు (సి) కన్నప్ప

2. **రాముడు తండ్రిగారి మందిరానికి చేరినప్పుడు మొదటి మూడు కక్ష్యలూ రథంలో దాటి, మిగిలిన ఎన్ని కక్ష్యలు నడిచి దాటాడు?**

   (ఎ) ఆరు (బి) నాలుగు (సి) రెండు

3. **వినయపూర్వకంగా రాత్రి అంతా జాగారం చేసి, ప్రాతఃకాలంలో తనయుడి అభ్యుదయం కోసం విష్ణు పూజ చేసింది ఎవరు?**

   (ఎ) కౌసల్య (బి) సుమిత్ర (సి) కైకేయి

4. **"యుక్తాయుక్తాలు తెలియకుండా చిన్నపిల్లవాడిలా ప్రవర్తించే తండ్రి మాట పాటించవలసిన అవసరం కుమారులకు లేదు" అని అన్నదెవరు?**

   (ఎ) వశిష్ఠుడు (బి) కౌసల్య (సి) లక్ష్మణుడు

5. **తండ్రి ఆదేశం శిరసావహించి భయంకర సామూహిక మరణానికి గురైన రాముని వంశస్థులు ఎవరు?**

# 17

1. **ఏ ఒక్కదానిని ఆశ్రయిస్తే అర్థకామాలు వాటంతట అవే సిద్ధిస్తాయి అనీ, వెంటనే అవి లభించకపోయినా కూడా దానినే ఆశ్రయించాలనీ రాముడు అన్నాడు.**

   (ఎ) పితృవాక్యం (బి) ధర్మం (సి) తపస్సు

2. **"ఆ దైవం తనకు లొంగినవాడినే బాధిస్తుంది. మనస్సు స్థిరంగా లేనివాడూ, దుర్బలుడూ మాత్రమే దైవం మీద ఆధారపడతారు. ఆత్మాభిమానం ఉన్న వీరులు దైవాన్ని లెక్కచేయరు" అని రాముడితో ఎవరన్నారు?**

   (ఎ) సీత (బి) కౌసల్య (సి) లక్ష్మణుడు

3. **కౌసల్య రాముడికి ఏ పేరిటి ఓషధిని అభిమంత్రించి రక్షగా కట్టింది?**

   (ఎ) స్వస్త్యయనం (బి) సంజీవని (సి) విశల్యకరణి

4. **జనకమహారాజు చేసిన యజ్ఞంలో ఎవరు రామలక్ష్మణులకు రెండు దివ్యమైన ధనుస్సులూ, అక్షయతూణీరాలూ, అభేద్యకవచాలూ, అపూర్వ ఖడ్గాలూ ఇచ్చారు?**

   (ఎ) అగ్ని (బి) వరుణుడు (సి) సూర్యుడు

5. **పధ్నాలుగు సంవత్సరాలు అడవులలో గడపడానికి కావల్సినవి రెండే వస్తువులు, అవి ఇప్పించు చాలు అని రాముడు దశరథుని అడిగినవేవి?**

# 18

**1. వనవాసానికి వెళ్ళడానికి ముందు వేటిని చూసి బెదిరిపోయి, వాటిని చేత్తో పట్టుకుని సీత ఏం చేయాలో తెలియక భర్తను చూసింది.**

(ఎ) పాంకోళ్ళు (బి) నారచీరలు (సి) ఆభరణాలు

**2. తన పాదాలుపట్టి నమస్కరించిన లక్ష్మణుడిని కౌగలించుకుని మూర్ధాఘ్రాణం చేసినది ఎవరు?**

(ఎ) దశరథుడు (బి) సుమిత్ర (సి) కౌసల్య

**3. "రాముడు రాజుగా లేనిది ఎంత గొప్పదైనా అది రాజ్యమే కాదు. రాముడు అడవిలో నివసిస్తే ఆ అడవే రాజ్యం అవుతుంది" అని కోపంతో కైకేయితో అన్నది ఎవరు?**

(ఎ) దశరథుడు (బి) వశిష్ఠుడు (సి) సుమంత్రుడు

**4. సుమంత్రుడితో రథాన్ని వేగంగా పోనివ్వమని చెప్పాడు రాముడు. ఒకవేళ వెనక్కి వచ్చాక తండ్రిగారు తాను ఆపమని చెప్తున్నా ఎందుకు ఆపలేదని అడిగితే సమాధానంగా ఆయనమాటలు ఎందువల్ల వినబడలేదని చెప్పమన్నాడు?**

(ఎ) జనం ఏడుపులో (బి) రథచక్రాల ఘోషలో

(సి) ఏనుగు ఘీంకారంలో

**5. రాముడి రథం వెనుక పౌరులంతా పరుగెత్తి వెళ్ళగా సాయంకాలానికి వారంతా ఎక్కడికి చేరారు?**

# 19

1. **సీతారామలక్ష్మణులు తమసా, వేదశ్రుతి, గోమతి, స్యందిక నదులను దాటి, కోసల దేశ సరిహద్దుల నుండి సాయంకాలం అవబోతుంటే పావన గంగాతీరాన గల ఎక్కడికి చేరారు?**

   (ఎ) జగన్నాథపురం (బి) అగస్త్యాశ్రమం (సి) శృంగిబేరపురం

2. **"నేను మునివృత్తి స్వీకరించాలి. ఈ నాగరిక వేషం వదలిపెట్టాలి. నారచీరలు ధరించే వున్నాను. ఇక జటలు కట్టుకోవాలి" అంటూ దానికోసం ఏం తెప్పించమని రాముడు గుహుని అడిగాడు.**

   (ఎ) మర్రిపాలు (బి) జిల్లేడుపాలు (సి) ఊడల రసం

3. **గంగానదిని దాటడానికి సీతారామలక్ష్మణులు నావ ఎక్కాక, గట్టునవుండి తన బంధువులతో నావను పోనివ్వమని చెప్పిన బోయజాతి నాయకుడు ఎవరు?**

   (ఎ) సుప్రతాపుడు (బి) గుహుడు (సి) మారీచుడు

4. **'నా కంటిచూపు రాముడితో వెళ్ళిపోయింది. నాకేమీ కనిపించడం లేదు. నా పక్కకు వచ్చి నన్ను ముట్టుకో. నీ స్పర్శ వలన నువ్వున్నావని తెలుస్తుంది' అని అర్ధరాత్రి ఎవరిని పిలిచి దశరథుడు అన్నాడు.**

   (ఎ) కైకేయిని (బి) పరిచారికను (సి) కౌసల్యను

5. **గంగానది దక్షిణతీరంలో నడక మొదలుపెట్టినప్పుడు, సీత వెనుక నడిచింది ఎవరు?**

# 20

**1.** **వత్సదేశపు నిర్జనారణ్యంలో పగలంతా ఆగకుండా నడచిన సీతారామ లక్ష్మణులు సాయంత్రానికి ఒక పెద్దవృక్షం వద్దకు చేరి, ఏమి పరుచుకుని ఆ చెట్టుక్రింద పడుకున్నారు?**

(ఎ) నారచీరలు (బి) ఏమీ పరుచుకోని కటికనేలపై

(సి) ఎండుటాకులు

**2.** **'ఆయన కామానికి లొంగి ఆమె చేతికి చిక్కాడు. అంతటి మహారాజు మనస్సుకు కలిగిన భ్రాంతి చూస్తుంటే ధర్మం కంటే, అర్థం కంటే, కామమే బలమైనది అనిపిస్తోంది' అని దశరథుని గూర్చి లక్ష్మణుడితో మనసు విప్పి మాట్లాడింది ఎవరు?**

(ఎ) గుహుడు (బి) రాముడు (సి) సీత

**3.** **ఉండడానికి అరణ్యంలో నిర్జనమైన ప్రాంతం ఏదైనా చూపించమన్న రామునితో భరద్వాజ మహర్షి వారిని ఎక్కడ ఉండమని చెప్పాడు**

(ఎ) చిత్రకూటపర్వతం మీద (బి) శృంగిబేరపురంలో

(సి) శరభంగాశ్రమంలో

**4.** **వివాహానికి ముందు దశరథుడు సాధించిన గొప్ప విద్య ఏమిటి?**

(ఎ) పరసువేది (బి) వశీకరణ

(సి) శబ్దవేధి

**5.** **దశరథుడు మరణించాక కుమారులెవ్వరూ దగ్గరలేని పరిస్థితిలో రాజు శరీరాన్ని ఎందులో ఉంచారు?**

# 21

1. **దశరథ మరణానంతరం కేకయ దేశం నుంచి భరతుడిని తీసుకురావడానికి వశిష్ఠుడు ఎవరిని పంపించాడు?**

   (ఎ) శత్రుఘ్నుడిని

   (బి) కైకేయిని

   (సి) అయిదుగురు దూతలను

2. **సిద్ధార్థుడు, జయంతుడు, విజయుడు, అశోకుడు, నందనుడు ఎవరు?**

   (ఎ) భరతుని మేనమామ కొడుకులు

   (బి) శత్రుఘ్నుని మిత్రులు

   (సి) వశిష్ఠుడు పంపిన దూతలు

3. **కేకయ దేశపు రాజధాని నగరం పేరేమిటి?**

   (ఎ) గిరివ్రజపురము

   (బి) కులింగా నగరి

   (సి) అభికాల గ్రామం

4. **'ఎవడు గాడిదలు కట్టిన రథముపై ఎక్కివెళ్ళినట్లు స్వప్నము వచ్చునో, అతనిని దహించగా చితినుండి వచ్చు ధూమశిఖ కొద్దికాలములోనే కనబడును' అనిన స్వప్న భయమెవరిది?**

   (ఎ) భరతునిది (బి) శత్రుఘ్నునిది

   (సి) రామునిది

5. **భరతుని మాతామహునికి కానుకగా ఇవ్వడానికి దూతలచే పంపబడిన వస్త్రాభరణాల విలువ ఎన్ని కోట్లు?**

# 22

1. **అయోధ్యకు తిరిగి వెడుతున్న భరతునికి కుక్కలను కూడా కానుకగా ఎవరిచ్చారు?**

(ఎ) కేకయరాజు (బి) మేనమామ యుధాజిత్తు

(సి) భరతుని మిత్రులు

2. **కేకయ పురము నుండి అయోధ్య చేరడానికి భరత శతృఘ్నులకు ప్రయాణంలో ఎన్ని దినములు గడిచాయి?**

(ఎ) ఏడుదినములు (బి) అయిదు దినములు

(సి) నెలరోజులు

3. **భరతుడు కైకేయి గృహమునకు వెళ్ళేసరికి ఆమె ఎక్కడ వుంది?**

(ఎ) బంగారు ఆసనంపై (బి) కటికనేలపై

(సి) భర్త శవం వుంచిన తైలద్రోణి వద్ద

4. **"నేను ధర్మమార్గం వదిలి భ్రష్టుడినై పోదునుగాక. పిచ్చివాడినై చిరిగిన బట్టలతో బిచ్చమెత్తుకుంటూ బ్రతికెదనుగాక!" అని భరతుడు చేసే శపథాలకు తట్టుకోలేకపోయింది ఎవరు?**

(ఎ) కైకేయి (బి) కౌసల్య

(సి) సుమిత్ర

5. **దశరథుని అస్థిసంచయనము చేసేందుకు, ఎన్నవరోజున భరతుడు శ్మశానానికి వెళ్ళాడు?**

# 23

**1. "ఏ ప్రాణులలో అయిననూ స్త్రీలను చంపకూడదు. అందుచేత దీనిని క్షమింపుము" అని ఎవరి గురించి ఎవరితో ఎవరన్నారు.**

(ఎ) కైకేయి గురించి భరతునితో శత్రుఘ్నుడు

(బి) మంథర గూర్చి శత్రుఘ్నునితో భరతుడు

(సి) మంథర గూర్చి భరతునితో కైకేయి

**2. "పూజ్యుడా! నువ్వు కూడా నన్ను అనుమానిస్తే నేను మరణించినట్లే. నా తల్లి చేసిన పనులను నేను వ్యతిరేకిస్తున్నాను. నేను వాటికి సమ్మతించను"అని భరతుడు ఎవరితో అన్నాడు.**

(ఎ) గుహునితో (బి) భరద్వాజ మహర్షితో

(సి) సుమంత్రునితో

**3. జంతువులు భయపడి పరుగులు తీయడం, సైన్యం కోలాహలం చూసి, విని, రాముడు చెప్పగా లక్ష్మణుడు ఏది ఎక్కి చుట్టూ చూసాడు?**

(ఎ) చిత్రకూటపర్వతం (బి) ఆశ్రమం పై కప్పు

(సి) ఎత్తయిన సాలవృక్షం

**4. రాముడి పర్ణశాల కనబడ్డాక భరతుడు తమ తల్లులను తీసుకురమ్మని ఎవరిని కోరారు?**

(ఎ) వశిష్ఠుడిని (బి) శత్రుఘ్నుని (సి) గుహుడిని

**5. తండ్రి మరణవార్త విని రాముడు పిండప్రదానం చేసి జలతర్పణాలు ఎక్కడ వదిలాడు?**

# 24

**1. కుశలమడుగు వ్యాజముతో భరతునకు రాముడు దేనిని ఉపదేశించాడు?**

(ఎ) తపోధర్మం (బి) శస్త్రవిద్య (సి) రాజనీతి

**2. కౌసల్యకు అమితదుఃఖం కలిగించిన, రాముడు తండ్రికిపెట్టిన ఆ పిండం ఏమిటి?**

(ఎ) రేగుపళ్ళ గుజ్జు (బి) కందమూలాలు

(సి) ఇంగుదిచెట్టు తెలకపిండి

**3. "తల్లి, తండ్రి అనుకుంటూ అలవికాని అనుబంధాలు పెంచుకోవడం పిచ్చిపని. దశరథుడు నీకేమీ కాడు. రాజ్యాభిషేకం చేసుకుని క్షత్రియధర్మం పాటించు" అంటూ రామునితో వితండవాదం చేసిందెవరు?**

(ఎ) భరతుడు (బి) భరద్వాజుడు (సి) జాబాలి

**4. రాజ్య స్వీకరణకు ఎంతకూ రాముడు అంగీకరించకపోతే భరతుడు రాముడి దారికి అడ్డంగా దర్భలు పరిచి దేనికి పూనుకున్నాడు?**

(ఎ) యాగానికి (బి) రామపూజకు (సి) ప్రాయోపవేశానికి

**5. పద్నాలుగు సంవత్సరాల వనవాసం తరువాత భరతుడితో కలిసి రాజ్యపాలన చేస్తానని రాముడు అన్నాక భరతుడు రాముడి ముందు ఉంచినవేమిటి?**

# 25

**1. "తల్లి అయిన కైకను భక్తితో చూసుకో! ఆమెపై కోపం చూపవద్దు" అని భరతునితో రాముడు ఎవరిపై ఒట్టుపెట్టి చెప్పాడు.**

(ఎ) తనపై, సీతపై (బి) తన తల్లి కౌసల్యపై (సి) ప్రజలపై

**2. "నీ వంటి వానిని పుత్రునిగా బడసిన నీ తండ్రి దశరథ మహారాజు మరణించిననూ మరణించనివాడే" అని భరద్వాజ మహర్షి ప్రశంస అందుకున్నది ఎవరు?**

(ఎ) రాముడు (బి) భరతుడు (సి) లక్ష్మణుడు

**3. అన్నగారు లేని నగరంలో వుండలేనని రామపాదుకలతో భరతుడు వశిష్ఠుని అనుమతితో ఎక్కడనుండి రాజ్యపాలన చేశాడు**

(ఎ) శృంగిబేరపురం (బి) కైకేయపురం (సి) నందిగ్రామం

**4. భరతుడు రాజ్యపాలన సమయంలో నారచీరలు కట్టి, శిరోజాలు జటలు కట్టుకుని, కందమూలాలు తింటూ రామపాదుకలకు ప్రతినిధిగా వున్నాడు**

(ఎ) అవును (బి) కాదు

(సి) రాజదుస్తులతోనే పాలించాడు

**5. చిత్రకూటంలో రాముని తేజస్సు చూసి ఓర్వలేక మునులమీద దాడులు చేయించిన రాక్షసుడి పేరేమిటి?**

# 26

**1. చిత్రకూటం వదలి బయలుదేరిన సీతారామలక్ష్మణులు ఎవరి ఆశ్రమం చేరారు?**

(ఎ) అత్రి మహర్షి ఆశ్రమం (బి) వాల్మీకి ఆశ్రమం

(సి) భృగు ఆశ్రమం

**2. ఎవరు అడగగా సీత తన స్వయంవరం గురించి పూసగుచ్చినట్లుగా చెప్పింది?**

(ఎ) గుహుని భార్య (బి) అత్రి (సి) అనసూయ

**3. దండకారణ్యంలో ప్రవేశించిన సీతారామలక్ష్మణులకు తొలుత ఎదురైన రాక్షసుడెవరు?**

(ఎ) త్రాష్టుడు (బి) కబంధుడు (సి) విరాధుడు

**4. రాముడు రావడం చూసి దేవేంద్రుడు రథంలో ఆకాశమార్గంలో వెళ్ళిపోయినది ఎక్కడ?**

(ఎ) విరాధుడి గోతి దగ్గర (బి) శరభంగ ఆశ్రమ సమీపంలో

(సి) చిత్రకూటం వద్ద

**5. ఏ మహర్షి ఆశ్రమం దగ్గరకు వెడితే ఆయన మీకు నివాసయోగ్యమైన స్థలం చూపుతాడని శరభంగుడు రాముడికి చెప్పాడు.**

# 27

**1. దండకారణ్య ఆశ్రమ సముదాయంలోకి ఋషుల మీద గౌరవంతో రాముడు ఏ రీతిగా ప్రవేశించాడు?**

(ఎ) ధనుస్సుకు కట్టిన నారి విప్పి (బి) పాదుకలు విడిచి
(సి) సీతను బయటే విడిచి

**2. అరణ్యాలలో నివసించే మునుల తపస్సులో, ఎన్నవ వంతు దానంతట అదే రాజుకు చేరుతుందని మునులు రామునితో చెప్పారు?**

(ఎ) నాలుగవ వంతు (బి) ఆరవ వంతు (సి) పాతిక శాతం

**3. దండకారణ్యంలో ఉన్న మునుల ఆశ్రమాలన్నీ చూడాలని వుంది అని రాముడు ఎవరితో అన్నాడు**

(ఎ) సుతీక్షణుడితో (బి) లక్ష్మణుడితో (సి) సీతతో

**4. అరణ్యంలో మునివృత్తిలో ఉన్న నీవు క్షత్రియధర్మం కాక, మునులు పాటించే ధర్మాన్నే పాటించాలి అని రామునికి హితవు చెప్పింది ఎవరు?**

(ఎ) సీత (బి) మునులు (సి) సుతీక్షణుడు

**5. సీతారామలక్ష్మణులు దండకారణ్యంలో ఉన్న మునుల ఆశ్రమాలలో నివసిస్తూ ఎన్ని సంవత్సరాలు గడిపారు?**

# 28

**1.** **పది సంవత్సరాలు దండకారణ్యంలో వున్న మునుల ఆశ్రమాలలో నివసిస్తూ గడిపి, సీతారామలక్ష్మణులు తిరిగి ఏ ముని ఆశ్రమానికి వచ్చారు?**

(ఎ) శరభంగుడు (బి) అత్రి

(సి) సుతీక్షణుడు

**2.** **ఎవరి ఆశ్రమానికి వెళ్ళి ఆ ఋషివరుడికి నమస్కరించాలని వుంది అని రాముడు సుతీక్షణునితో అన్నాడు**

(ఎ) విశ్వామిత్రుడు (బి) అగస్త్యుడు

(సి) శౌనక మహాముని

**3.** **పిప్పళ్ళవనం, పద్మసరస్సు దాటాక పక్కన ఎవరి ఆశ్రమం వుంటుంది?**

(ఎ) అగస్త్యభ్రాతది (బి) ఇల్వలుడిది

(సి) సనకసనందులది

**4.** **'వాతాపి జీర్ణం వాతాపి జీర్ణం' అని ఇల్వలుడితో అన్నది ఎవరు?**

(ఎ) రాముడు (బి) సీత

(సి) అగస్త్యుడు

**5.** **సూర్యుడి మార్గాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించగా అగస్త్యుడు పెరగవద్దని దేనిని ఆజ్ఞాపించాడు?**

# 29

**1.** **మీరు మిగిలిన కొద్దిపాటి వనవాసకాలం ఎక్కడ గడపవచ్చని రాముడికి అగస్త్యుడు సూచించాడు?**

(ఏ) తన ఆశ్రమంలో (బి) రెండుయోజనాల దూరంలోని పంచవటిలో

(సి) పిప్పళ్ళ వనంలో

**2.** **దశరథుడి స్నేహితుడనని చెప్పిన, మర్రిచెట్టు మీది పెద్ద ఆకారం గల గద్ద పేరేమిటి?**

(ఏ) జటాయువు (బి) సంపాతి (సి) అరుణుడు

**3.** **"రామా! ఎన్ని వేల సంవత్సరాలు గడిచినా నేను నీ సేవకుడినే. నువ్వు చక్కటి స్థలం చూపించి, పర్ణశాల ఎలా నిర్మించాలో చెబితే నిర్మిస్తా" అని రామునితో అన్నది ఎవరు?**

(ఏ) అగస్త్యుడు (బి) లక్ష్మణుడు (సి) జటాయువు

**4.** **"నీవు అండగా వుండటంతో ధర్మాత్ముడైన తండ్రి దశరథుడు లేని లోటు తెలియడంలేదు. నీ కృషికి నేను ఇప్పుడు ఇవ్వగలిగింది ఇదే" అని రాముడు పర్ణశాల నిర్మించిన ఎవరికి, ఏమి ఇచ్చాడు?**

(ఏ) లక్ష్మణుడికి ఆలింగనం (బి) అగస్త్యునికి పాదాభివందనం

(సి) జటాయువుకు కౌగిలి

**5.** **పంచవటీ శోభను తిలకిస్తూ గోదావరి తీరానికి వెళ్ళినప్పుడు లక్ష్మణుడు వర్ణించినది ఏ ఋతువును?**

# 30

1. **"మానవులకు సాధారణంగా తండ్రి స్వభావం రాదు, తల్లి స్వభావమే వస్తుందంటారు. కానీ భరతుడు ఈ లోకోక్తిని తారుమారు చేశాడు" అన్నది ఎవరు?**

   (ఎ) సీత (బి) రాముడు (సి) లక్ష్మణుడు

2. **రావణ, కుంభకర్ణ, విభీషణ, ఖరదూషణాదులు సోదరులైన రాక్షస స్త్రీ పేరేమిటి?**

   (ఎ) తాటకి (బి) లంఖిణి (సి) శూర్పణఖ

3. **రామలక్ష్మణులు తనను వరించకపోవడానికి కారణంగా శూర్పణఖ భావించింది?**

   (ఎ) తన అందాన్ని (బి) సీతను

   (సి) తాను మానవ స్త్రీ కాకపోవడాన్ని

4. **శూర్పణఖతో ఎంతమంది రాక్షసులను పంపి, ఖరుడు రామలక్ష్మణులనూ, సీతనూ చంపిరమ్మని ఆదేశించాడు?**

   (ఎ) వందమందిని (బి) పధ్నాలుగు మందిని

   (సి) అయిదుగురిని

5. **ఖరుడి సైన్యాధిపతులకు నాయకుడు ఎవరు?**

# 31

**1. రాముడు ఖరుడితో యుద్ధం చేసే సమయంలో లక్ష్మణుడు సీతతోబాటు ఎక్కడున్నాడు?**

(ఎ) చెట్లచాటు పర్వత గుహలో (బి) ఆశ్రమంలో

(సి) సీత లేకుండా అన్నతో యుద్ధంలో

**2. ఖరుడి అనుమతి తీసుకుని రామునిపై ముందుగా యుద్ధానికి వచ్చిందెవరు?**

(ఎ) శూర్పణఖ (బి) త్రిశిరుడు

(సి) కుంభకర్ణుడు

**3. ఖరుడి నాయకత్వంలో రాక్షసులంతా ఒక్కసారిగా రామునిపై దాడిచేయగా రాముడు ప్రయోగించిన అస్త్రం ఏమిటి?**

(ఎ) గంధర్వాస్త్రం (బి) ఆగ్నేయాస్త్రం

(సి) శాక్తేయాస్త్రం

**4. ఎవరిచ్చిన బాణాన్ని ప్రయోగించి రాముడు ఖరుణ్ణి వధించాడు?**

(ఎ) శివుడు (బి) సూర్యుడు (సి) దేవేంద్రుడు

**5. రాముడు ఖరదూషణాదులతో సహా పధ్నాలుగువేలమంది రాక్షసులను ఎన్ని నిముషాలలో సంహరించాడు?**

# 32

**1. నీ సైనిక స్థావరం కాక ఇప్పుడు ఋషులకు నిర్భయమైన స్థావరం అయ్యిందని దేన్ని గురించి శూర్పణఖ రావణుడితో పలికింది**

(ఎ) లంక (బి) జనస్థానం (సి) సముద్రతీరం

**2. రత్నాలతో అలంకరించిన రథానికి ఎలాంటి గాడిదలను కట్టి సారథి రావణుడి రథం సిద్ధం చేశాడు.**

(ఎ) కంచర గాడిదలు (బి) పిశాచముఖాలున్న గాడిదలు

(సి) గుర్రాలతో సంకరమైనవి

**3. రావణుడు రథంఎక్కి ఆకాశమార్గంలో సముద్రాన్ని దాటి అక్కడ అరణ్యంలో ఉన్న ఎవరి ఆశ్రమాన్ని చేరాడు.**

(ఎ) శరభంగుడు (బి) మతంగుడు (సి) మారీచుడు

**4. జనస్థానం ఎక్కడ ఉంది?**

(ఎ) లంకలో (బి) ఋష్యమూకపర్వతంపై

(సి) దండకారణ్యంలో

**5. "రామోవిగ్రహాన్ ధర్మః సాధుః సత్యపరాక్రమః రాజా సర్వస్యలోకస్య దేవానాం మఘవానివ" – అని అన్నది ఎవరు?**

# 33

**1. రాముడు ఎన్ని సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు విశ్వామిత్రుడి యజ్ఞం రక్షించేందుకు వచ్చాడని మారీచుడు అన్నాడు.**

(ఎ) పదహారు (బి) ఎనిమిది (సి) పన్నెండు

**2. ఏ అక్షరంతో ప్రారంభమయ్యే మాట విన్నా భయంతో వణికిపోతున్నానని మారీచుడు అన్నాడు.**

(ఎ) డ (బి) మ (సి) ర

**3. దాని చెవులు ఇంద్రనీలాలులా, కొమ్మల చివర్లలో శ్రేష్టమైన మణులున్నట్లు, గిట్టలు వైడూర్య మణులలా, పొట్ట వజ్రంలా మెరిసిపోతూ, తోక ఇంద్రాయుధంలా కానవచ్చినదేది?**

(ఎ) రథపు గుర్రం (బి) బంగారులేడి (సి) ఐరావతం

**4. రాముడు ఒక బాణం తీసి దాని మీద దేనిని అభిమంత్రించి మారీచునిపై వదిలాడు**

(ఎ) వరుణాస్త్రం (బి) బ్రహ్మాస్త్రం (సి) పాశుపతం

**5. ఎవరి ప్రేరణతో మనసులో దుర్బుద్ధి పెట్టుకుని తనకు కీడు తలపెట్టాలని వచ్చావని సీత లక్ష్మణుని నిందించింది.**

# 34

1. **లంకానగరం ఎక్కడ వుందని రావణుడు సీతతో అన్నాడు**

   (ఎ) సముద్రం మధ్య కొండమీద (బి) అరణ్యం నట్టనడుమ (సి) మేరు పర్వతం దగ్గర

2. **సీతను రావణుడు ఎత్తుకుపోతున్నప్పుడు చెట్టుమీద జటాయువు ఏ స్థితిలో ఉన్నాడు**

   (ఎ) నిద్రలో (బి) అనారోగ్యంతో (సి) ఆహారం తింటూ

3. **జటాయువుతో రావణుడు తలపడుతున్నప్పుడు పారిపోయిన సీత దేనిని గట్టిగా పట్టుకుంది**

   (ఎ) జటాయువునే (బి) ఒక చెట్టును (సి) రాతికొండ కొసను

4. **'ఈలోగా నువ్వు నన్ను చేరకపోతే వంటవాళ్ళు నిన్ను నరికి, వండి, నాకు ఉదయం అల్పాహారంగా వడ్డిస్తారు' అని సీతకు రావణుడు ఎన్ని మాసాల గడువు ఇచ్చాడు**

   (ఎ) ఆరునెలలు (బి) పన్నెండు నెలలు (సి) పధ్నాలుగు నెలలు

5. **సీత జాడ చెప్పమని రాముడు వేడుకున్న మృగాలు ఏ వైపు పరిగెత్తుతూ అరిచాయి?**

# 35

**1. రావణుడు సీతను అపహరించిన ముహూర్తానికి పేరేమిటి? ఆ ముహూర్తంలో పోయిన సొత్తు యజమానికి త్వరలోనే దొరుకుతుందంటారు.**

(ఎ) గండం (బి) విందం (సి) కార్తె

**2. మానవులకు ఏ మంత్రాలు చదివి అంత్యక్రియలు చేస్తారో ఆ మంత్రాలు చదివి రాముడు అంత్యక్రియలు చేసినదెవరికి?**

(ఎ) జింకగా మరణించిన మారీచునకు

(బి) ఖరదూషణులకు (సి) జటాయువుకు

**3. దండకారణ్యంలోని నరసంచారం లేని ప్రాంతం దాటి, అంతకంటే దుర్గమమైన ఏ ప్రాంతానికి రామలక్ష్మణులు సీతను అన్వేషిస్తూ చేరారు?**

(ఎ) కబంధ పర్వతం (బి) క్రౌంచారణ్యం (సి) తిమిరబిల్వం

**4. పెద్ద పర్వతపు లోతైన గుహ నుంచి బయటకు వచ్చి, తనతో విహరించమని లక్ష్మణుడిని కౌగిలించుకున్న రాక్షసి పేరేమిటి?**

(ఎ) అయోముఖి (బి) శూర్పణఖ (సి) రౌద్రి

**5. కబంధుడు ఆ రూపమెత్తడానికి శాపం ఇచ్చిన ముని పేరేమిటి?**

# 36

**1.** **కబంధుడు ఏ వంశంలో పుట్టాడు?**

(ఎ) మనువు (బి) దనువు

(సి) నాగవు

**2.** **యోజనం పొడవున్న బాహువులు ఇచ్చి, వాటికి చిక్కిన జీవులను పట్టుకుని తినమని కబంధుడితో అన్నదెవరు?**

(ఎ) రావణుడు (బి) శివుడు

(సి) ఇంద్రుడు

**3.** **ఏ కార్య సాధనకైనా సంధి, విగ్రహం, యానం, ఆసనం, ద్వైదీభావం, సమాశ్రయణం అనే ఆరు పద్ధతులున్నాయంటూ శాపవిముక్త కబంధుడు రామునికి ఏది సూచించాడు?**

(ఎ) యానం (బి) సమాశ్రయణం

(సి) విగ్రహం

**4.** **ఈ భూమండలంలో అతనికి తెలియని ప్రదేశం లేదు అని ఎవరి గురించి రాముడికి సహాయం చేయగల వాడిగా చెప్పబడింది?**

(ఎ) నారదుడు (బి) హనుమంతుడు (సి) సుగ్రీవుడు

**5.** **పంపా సరోవరం పశ్చిమతీరంలో ఎవరి ఆశ్రమంలో శబరి ఉంది?**

# 37

**1. రాముడు ఎక్కడికి చేరినప్పుడే తను సేవించిన మునులందరూ స్వర్గానికి వెళ్ళారనీ, తనను ఉండి రాముడికి అతిథిసత్కారం చేయమన్నారనీ, శబరి తెలిపింది.**

(ఎ) చిత్రకూటం (బి) ప్రయాగ (సి) పిప్పళ్ళవనం

**2. వార్ధక్యం వలన శక్తి తగ్గిపోయినా, మతంగునికి తమను సేవించాలని కోరిక కలిగి, మనసులో స్మరించగానే ఆయన వద్దకే వచ్చి పూజలందుకున్నవి ఏవి?**

(ఎ) కల్పవృక్షం, కామధేనువు (బి) సప్తసాగరాలు

(సి) పాతాళ నాగదేవతలు

**3. తన తపోబలంతో శబరి గురువులు ఉన్న స్థానానికి చేరాక, రామలక్ష్మణులు స్నానం చేసి పితరులకు తర్పణాలు ఇచ్చింది ఎక్కడ?**

(ఎ) పంపానది (బి) మతంగసరస్సు (సి) సప్తసాగరతీర్థం

**4. పంపా సరోవర తీరంలో ఉన్న అరణ్యంలో రామలక్ష్మణులు ప్రవేశించేసరికి ఏ ఋతువు ప్రవేశించింది?**

(ఎ) గ్రీష్మం (బి) శిశిరం (సి) వసంతం

**5. "ఉత్సాహో బలవా నార్య నాస్త్యుత్సాహాత్పరం బలం**
**సోత్సాహస్య హి లోకేషు న కించిదపి దుర్లభం" – అన్నదెవరు?**

# 38

**1. రామలక్ష్మణుల రాకను ఎక్కడ నుండి చూసి, తనను చంప వస్తున్నారని అనుచరుల సహితంగా సుగ్రీవుడు తలపోసాడు.**

(ఎ) పంపా సరోవర తీరం (బి) ఋశ్యమూక పర్వతం

(సి) మద్దిచెట్టుపై నుండి

**2. "నువ్వు మాకు రాజువి, ఆపద ఎదురైనప్పుడు ఆందోళన చెందకుండా మా అందరికీ ఆదేశాలు ఇవ్వవలసిన నువ్వే ఇలా కంగారుపడితే ఎలా?" అని సుగ్రీవునితో అన్నదెవరు?**

(ఎ) జాంబవంతుడు (బి) హనుమంతుడు

(సి) కపిలధ్వజుడు

**3. ఏ రూపం ధరించి హనుమ రాముడున్న చోటికి వచ్చాడు?**

(ఎ) సన్యాసి (బి) జింక

(సి) కోయవాడు

**4. "ఇటువంటి దూతలు ఏ రాజువద్ద వుంటారో ఆ రాజు తలపెట్టిన పనులన్నీ సిద్ధించటానికి వీళ్ల మాటకారితనం ఒక్కటే చాలు" అని అన్నదెవరు?**

(ఎ) లక్ష్మణుడు (బి) రాముడు

(సి) సుగ్రీవుడు

**5. రామసుగ్రీవులు దేని సాక్షిగా మిత్రులయ్యారు?**

# 39

**1. వాలి చంపుతాడనే భయంతో సుగ్రీవుడు ఋశ్యమూక జీవిస్తున్న వనం పేరేమిటి?**

(ఎ) చంపకవనం (బి) కదంబవనం

(సి) మతంగవనం

**2. సీత జారవిడిచిన ఆభరణాలలో లక్ష్మణుడు వేటిని మాత్రం గుర్తుపట్టగల నన్నాడు**

(ఎ) కుండలాలు (బి) బాహుపురులు

(సి) నూపురాలు

**3. వాలి సుగ్రీవుల తండ్రి పేరేమిటి?**

(ఎ) కపిలవంతుడు (బి) మర్కటమనువు

(సి) ఋక్షరజస్సు

**4. ఒక స్త్రీ విషయంలో వాలికి ఎవరితో శత్రుత్వం వచ్చింది?**

(ఎ) సుగ్రీవునితో (బి) తన తండ్రితో

(సి) మాయావి అనే రాక్షసునితో

**5. కిష్కింధ మీద దాడి చేసిన ఏ రాక్షసుడిని- వాలి పైకెత్తి నేలకేసి కొట్టి చంపాడు?**

# 40

**1. "ఏ ఒక్కదాన్నయినా చీల్చుకుపోయేలా ఒక్క బాణం ప్రయోగిస్తే నీ బలం ఎంతో నాకు తెలుస్తుంద"ని వేటిని చూపి సుగ్రీవుడు రాముడి బలపరీక్ష కోరాడు**

(ఎ) సప్త పర్వతాలు (బి) ఏడు సాలవృక్షాలు
(సి) రాక్షస కళేబరాలు

**2. వాలి సుగ్రీవులలో సుగ్రీవుడెవరో గుర్తించడానికి రాముడు అతని మెడకు లక్ష్మణుడిని పిలిచి దేనిని చుట్టించాడు**

(ఎ) గజపుష్పలత (బి) ఇప్పతీగ (సి) మందారమాల

**3. సుగ్రీవునితో యుద్ధానికి వెళ్ళకుండా వాలిని ఆపడానికి ప్రయత్నించింది ఎవరు?**

(ఎ) అంగదుడు (బి) రుమ (సి) తార

**4. మరణించే సమయంలో వాలి తన మెడలో ఉన్న దేనిని వెంటనే తన తమ్ముడు సుగ్రీవుడిని తీసుకోమన్నాడు**

(ఎ) కాంచనమాల (బి) ఇంద్రనీలమణి
(సి) బంగారు జంధ్యం

**5. సుగ్రీవుడికి రాజ్యాభిషేకం జరిగాక యౌవరాజ్యాభిషేకం జరిగినది ఎవరికి?**

# 41

1. **వర్షాలు తగ్గి కార్తీకమాసం ప్రారంభం కాగానే సీతాన్వేషణ మొదలుపెట్టదలచి అంతవరకూ వర్షరుతు సౌందర్యం చూస్తూ రామలక్ష్మణులు ఎక్కడ కాలం గడిపారు?**

   (ఎ) కిష్కింధలో (బి) ప్రస్రవణ పర్వతం మీద

   (సి) మతాంగాశ్రమంలో

2. **శరదృతువు ప్రారంభం కాగానే సీతాన్వేషణకు ఏర్పాట్లు చేయవలసిన సమయం ప్రారంభమైందని సుగ్రీవుడి వద్దకు వెళ్ళి చెప్పింది ఎవరు?**

   (ఎ) లక్ష్మణుడు (బి) నీలుడు (సి) హనుమంతుడు

3. **సీతాన్వేషణకి భూమి నాలుగుదిక్కుల్లో వున్న వానరవీరులు వారి సైన్యాలతో ఎన్ని రోజులలో కిష్కింధకు చేరాలని, సుగ్రీవుడు ఆజ్ఞాపించాడు**

   (ఎ) పదిరోజులు (బి) నెలరోజులు (సి) వారం రోజులు

4. **సుగ్రీవుడికి అర్థ ధర్మాలలో సహాయపడే ఇద్దరు మంత్రులు ఎవరు?**

   (ఎ) హనుమ–నీలుడు (బి) ప్లక్షుడు – ప్రభావుడు

   (సి) అంగదుడు – జాంబవంతుడు

5. **"మహాత్ములు స్త్రీల ముందు కోపం ప్రదర్శించరు. నువ్వు లక్ష్మణుడి కోపం తగ్గేలా మాట్లాడు" అని సుగ్రీవుడు ఎవరితో అన్నాడు?**

# 42

**1. రాముడున్న గుహకు సుగ్రీవుడు లక్ష్మణుడు కలిసి దేని మీద వచ్చారు?**

(ఎ) ఏనుగు (బి) హనుమ భుజాలు

(సి) పల్లకి

**2. లక్షమంది వీరులను వెంటబెట్టుకుని తూర్పుదిశలో సీతను అన్వేషించమని సుగ్రీవునిచే ఆదేశింపబడిన సేనానాయకుడు ఎవరు?**

(ఎ) వినతుడు (బి) నీలుడు

(సి) సుషేణుడు

**3. శతబలుడి నాయకత్వంలో లక్షమంది వానరులు ఏ దిశకు వెళ్ళారు?**

(ఎ) ఉత్తరదిశ (బి) పశ్చిమదిశ

(సి) ఆగ్నేయం

**4. సుగ్రీవుడి మాటల వలన సీత జాడ తప్పక తెలుసుకోగలడని నమ్మిన రాముడు హనుమకు ఏమి ఇచ్చాడు?**

(ఎ) సీత ఉంగరం (బి) రాజముద్రిక

(సి) తన పేరు చెక్కిన ఉంగరం

**5. దక్షిణ దిక్కుకు వెళ్ళిన వానరులు ప్రవేశించిన బిలం, భవనాలు ఏ అప్సరసకు చెందినవి?**

# 43

**1. హేమ అనే అప్సరస ప్రాణసఖి అయిన స్వయంప్రభ ఎవరి కూతురు?**

(ఎ) మేరు సావర్ణి (బి) మైరావణుడు

(సి) జలంధరుడు

**2. వానరులనందరినీ కనులు మూసుకోమని కనురెప్పపాటులో వారిని తన తపఃప్రభావంతో స్వయంప్రభ దక్షిణ సముద్రతీరంలోని ఏ పర్వత ప్రాంతం వద్దకు చేర్చింది.**

(ఎ) వింధ్య (బి) ఆరావళి

(సి) క్రౌంచం

**3. వసంతరుతువు వచ్చేసిందని, సుగ్రీవుడు ఇచ్చిన గడువు దాటిపోయిందనీ భయపడిన అంగదుడు ఏమి చేస్తానన్నాడు?**

(ఎ) ప్రాయోపవేశం (బి) స్వయంప్రభా బిల ప్రవేశం

(సి) విషపానం

**4. వానరుల కోలాహలం విని పక్కనే వున్న పర్వతగుహలోంచి బయటకు వచ్చి చూసిన గృధ్రరాజు పేరేమిటి?**

(ఎ) సంపాతి (బి) గరుడుడు

(సి) గ్రద్ధాళుడు

**5. తాను, జటాయువు ఎవని సంతతివాళ్ళం అని ఆ గృధ్రరాజు చెప్పాడు?**

# 44

**1. సంపాతి కుమారుడి పేరేమిటి?**

(ఎ) పురుకుత్సుడు (బి) దౌహ్రదుడు (సి) సుపార్స్వుడు

**2. సీత జాడ మరింత వివరంగా చెప్పమని సంపాతిని ఎవరు అడిగారు?**

(ఎ) అంగదుడు (బి) జాంబవంతుడు (సి) హనుమ

**3. కొన్నివేల సంవత్సరాల తరువాత రాముడి భార్యను రావణుడు అపహరించి ఈ దారిలో లంకను తీసుకువెళతాడు. ఆమెను వెదుకుతూ వానరులు ఇక్కడికి వస్తారు. నువ్వు ఇక్కడే వుండి వారికి సీతజాడ చెప్పు- అని సంపాతికి ముందే చెప్పిన మహాతపస్వి పేరేమిటి?**

(ఎ) నిశాకరుడు (బి) శివానందుడు (సి) వ్యాసుడు

**4. సముద్రం వెడల్పు ఎన్ని యోజనాలని సంపాతి వానరులకు చెప్పాడు?**

(ఎ) అగణితం (బి) వెయ్యి (సి) వంద

**5. తనకు వంద యోజనాలు దూకేశక్తి ఉందనీ, కాని తిరిగి వచ్చే శక్తి ఉందో లేదో తెలియదని అన్న అంగదుడిని వారించింది ఎవరు?**

# 45

**1. భూలోకంలో శాపవశాత్తూ అంజన అనే వానరస్త్రీగా పుట్టిన అప్సరస పేరేమిటి?**

(ఎ) దేవసేన (బి) సుకేశిని (సి) పుంజికస్థల

**2. పుట్టగానే సూర్యుడిని పండు అనుకుని అందుకునేందుకు ఎగిరిన అంజనాసుతుని ఆపడానికి ఆయుధంతో కొట్టింది ఎవరు?**

(ఎ) బ్రహ్మ (బి) విష్ణువు (సి) ఇంద్రుడు

**3. ఎవరు ప్రోత్సహిస్తుంటే సముద్రాన్ని దాటడానికి హనుమంతుడు శరీరం పెంచాడు?**

(ఎ) జాంబవంతుడు (బి) సంపాతి (సి) అంగదుడు

**4. హనుమ వచ్చేంతవరకూ తాము ఎలా నిలుచుని వుంటామని హనుమతో జాంబవంతుడు అన్నాడు?**

(ఎ) ఒంటి కాలిమీద (బి) మోకాళ్ళ మీద

(సి) ఎండవానలకు తట్టుకుంటూ

**5. ఎగిరేందుకు దుమికినప్పుడు తన పాదాల ఒత్తిడిని తట్టుకోగలదని ఏ పర్వతాన్ని చూసి హనుమ అనుకున్నాడు?**

# 46

**1.** **హనుమంతుడు సముద్రలంఘనానికి ఏ దిశలో ఎగరడానికి సిద్ధమయ్యాడు?**

(ఎ) తూర్పు (బి) పడమర (సి) దక్షిణ

**2.** **ఎగిరేటప్పుడు వేగం తగ్గిపోకుండా వుండటానికి హనుమ పర్వతాన్ని ఎలా చేయాలనుకున్నాడు?**

(ఎ) నలుచదరంగా (బి) గుల్లగా లేకుండా (సి) పిండి పిండిగా

**3.** **హనుమంతుడి వేగానికి కదలిన గాలి వలన, సముద్రజలం కొండంత ఎత్తు కెరటంలా లేచి, ఆయన శరీరంలో ఎక్కడ తాకింది?**

(ఎ) గుండెలను (బి) తొడలను (సి) పాదాలను

**4.** **"నువ్వు పైకిలేచి హనుమంతుడికి విశ్రాంతి తీసుకునేందుకు వీలు కలిగించు" అని ఎవరితో సముద్రుడు అన్నాడు?**

(ఎ) పాతాళ దేవతతో (బి) జలచరంతో (సి) మైనాకునితో

**5.** **ఇంద్రుడు పర్వతాల రెక్కలు ఖండించడం మొదలుపెట్టినప్పుడు, మైనాకుడి మీద జాలితో, మోసుకుపోయి లవణ సముద్రంలో దాచింది ఎవరు?**

# 47

**1. హనుమ బుద్ధికుశలతను, సమయస్ఫూర్తిని పరిశీలించాలనుకున్న దేవదూతలు పిలిచిన నాగమాత పేరేమిటి?**

(ఎ) సురస (బి) కద్రువ (సి) వినత

**2. ఆకాశంలో ఎగిరే వాటి నీడను పట్టుకుని ఆ నీడ ఆధారంగా వాటిని సముద్రంలోకి లాగి తినే ఛాయాగ్రాహి అయిన భయంకరమైన జంతువు పేరేమిటి?**

(ఎ) ఛాయాకబళి (బి) సింహిక (సి) పాతాళిక

**3. కార్యసాధకుడికి వుండవలసిన నాలుగు లక్షణాలూ హనుమకు వున్నట్లు ఎవరికి వుంటాయో, వారు తలపెట్టిన పనులన్నిటా విజయం సాధిస్తారని అన్న సిద్ధగంధర్వాదులు– ధృతి, దృష్టి, మతితో బాటు నాల్గవదిగా చెప్పిన దేమిటి?**

(ఎ) గతి (బి) స్తుతి (సి) దాక్ష్యం

**4. వంద యోజనాల సముద్రాన్ని ఏకబిగిలో దాటినా హనుమకు ఎక్కడా అలసట అనిపించలేదు. అతడు కనీసం కూడా వదలనిదేమిటి?**

(ఎ) నిట్టూర్పు (బి) దీర్ఘనిశ్వాసం (సి) స్వేదం

**5. లంబ పర్వత శిఖరం మీద నిలుచుని, ఎదురుగా ఏ పర్వత శిఖరం మీద ఆకాశంలో తేలుతున్నట్లున్న లంకా నగరం శోభను చూసి, హనుమంతుడు ఆశ్చర్యపోయాడు?**

# 48

1. **లంకానగర పటిష్ట రక్షణ వ్యవస్థ చూసి వివేకవంతుడైన దూత తాను చేసేపనికి పర్యవసానం గురించి కాక దేన్ని గురించి ఆలోచించాలని హనుమ తలపోసాడు?**

   (ఏ) శత్రుసంహారం (బి) తక్షణ కర్తవ్యం (సి) పలాయన మార్గం

2. **కనీకనబడని చిన్నరూపం ధరించి రాత్రివేళ మాత్రమే లంకలో ప్రవేశించాలి అనుకున్న హనుమ ఎంత పరిమాణంలోకి అయిపోయాడు?**

   (ఏ) నువ్వు గింజంత (బి) పిల్లిపిల్లంత (సి) రబ్బరుబంతి అంత

3. **"ఏనాడు ఒక వానరుడు నిన్ను పరాక్రమం చేత జయిస్తాడో ఆనాడే రాక్షసులకు ఆపద కలిగిందని గ్రహించు" అని లంకాధిదేవతను పూర్వమే హెచ్చరించింది ఎవరు?**

   (ఏ) శివుడు (బి) నారదుడు (సి) బ్రహ్మ

4. **హనుమంతుడు నగరద్వారం నుంచి కాకుండా లంకలో ఎలా ప్రవేశించాడు?**

   (ఏ) సముద్రగర్భం ద్వారా (బి) ప్రాకారం మీదికి ఎగిరి
   (సి) రాక్షస వాయువులా

5. **రావణమందిరంలో ఉన్న ఏ పేరుగల విమానాన్ని హనుమంతుడు చూసాడు?**

# 49

**1. పుష్పక విమానాన్ని పూర్వం విశ్వకర్మ ఎవరికోసం నిర్మించాడు?**

(ఎ) బ్రహ్మ (బి) విష్ణువు (సి) మహేశ్వరుడు

**2. తపస్సుతో పుష్పక విమానం పొందింది ఎవరు?**

(ఎ) కుబేరుడు (బి) ఇంద్రుడు (సి) రావణుడు

**3. అల్లికలోనూ, నేతలోనూ భూలోకంలో వున్న నదులు, పర్వతాలు, నగరాలు, నగరాలలోని గృహాలు చిత్రించబడి ఉన్న రత్న కంబళిని హనుమ ఎక్కడ చూసాడు?**

(ఎ) రావణుని శయనమందిరంలో (బి) కలలో

(సి) సీత దానిని విసిరివేస్తుండగా

**4. మెత్తని గొర్రెచర్మం పరచిన బంగారు మంచం మీద, నల్లగా మినుగులరాశిలా, శ్వేతపత్ర ఛాయలో నిద్రిస్తున్న ఎవరిని హనుమ చూశాడు?**

(ఎ) రావణుడిని (బి) కుంభకర్ణుడిని (సి) విభీషణుని

**5. ఎవరి రూపలావణ్యాలను, అలంకారాలను చూసి ఆమెయే సీత అని హనుమ తొలుత ఊహించి సీతను చూసాననుకుని ఆనందించాడు?**

# 50

1. **రావణుడి భార్యలు వేడుకగా విహరించేందుకు రూపొందించిన ఉద్యానవనం పేరేమిటి?**

(ఎ) కాంచనబాగ్ (బి) అశోకవనం

(సి) సుందరకాండం

2. **హనుమ ఏ వృక్షం మీద కూర్చుని వనమంతా కలియచూశాడు?**

(ఎ) రావిచెట్టు (బి) చూతవృక్షం

(సి) శింశుపావృక్షం

3. **హనుమంతుడు సీతను గుర్తుపట్టడానికి సాయం చేస్తున్నాడా అన్నట్లు మేఘాల చాటునుంచి బయటకు వచ్చింది ఎవరు?**

(ఎ) నారదుడు (బి) చంద్రుడు

త(సి) ఇంద్రజిత్తు

4. **రావణుడితో నేరుగా మాట్లాడటం ఇష్టంలేక తనకూ రావణుడికీ మధ్య దేనిని వుంచి సీత అతనికి బదులు చెప్పింది?**

(ఎ) ఒక రాక్షసస్త్రీని (బి) రాగిచెంబును (సి) గడ్డిపరకను

5. **ఎవరు కనబడితే నువ్వు పులివాసన తగిలితే పారిపోయే కుక్కలా పారిపోతావు అని రావణుడితో సీత పలికింది?**

# 51

1. **హనుమంతుడు అశోకవనంలో ఎప్పుడు ప్రవేశించాడు?**

(ఎ) తెల్లవారడానికి ఇంకా కొద్దిసమయం ఉండగా

(బి) అర్ధరాత్రి అవుతూండగా (సి) మధ్యాహ్నం

2. **ఇచ్చిన గడువులో తనను భర్తగా అంగీకరించకపోతే సీత ఏమవుతుందని రావణుడన్నాడు?**

(ఎ) వంటశాలలో ప్రాతఃకాల భోజనం కోసం చంపేస్తారు

(బి) తనను కూడా రాక్షసిగా మార్చేస్తారు

(సి) బలవంతంగా పెళ్ళాడి అనుభవింపబడుతుంది

3. **రాముడితో రావణుడు తలపడడం ఎటువంటిది అని సీత అంది?**

(ఎ) మదించిన ఏనుగుతో చెవులపిల్లి తలపడడం

(బి) పాము, ముంగిస తలపడడం (సి) పిల్లితో ఎలుక చెలగాటం

4. **సీతను ప్రసన్నురాలిని చేసుకుందాం అని రాక్షస స్త్రీలతో అంటూ, తన స్వప్న వృత్తాంతం వివరించి చెప్పింది ఎవరు?**

(ఎ) త్రిజట (బి) మండోదరి (సి) లంఖిణి

5. **శింశుపా వృక్షం బలమైన చెట్టుకొమ్మకు సీత దేనితో ఉరిపోసుకోబోయింది?**

# 52

**1. మెడకు ఉరిపోసుకోబోతుండగా సీతకు ఏమి కనబడ్డాయి?**

(ఎ) కోతులు (బి) నక్షత్రాలు (సి) శుభశకునాలు

**2. సీతతో ఏ భాషలో మాట్లాడితే తాను మారువేషంలో ఉన్న రావణుడిని అని అనుమానిస్తుందని హనుమ భావించాడు?**

(ఎ) మానవభాష (బి) సంస్కృతం (సి) పైశాచీభాష

**3. లంకలో క్రూరులైన రాక్షసుల మధ్య వినయంగా, మధురంగా, ఏది వినిపించడంతో సీత ఆశ్చర్యపోయింది?**

(ఎ) వీణావాదన (బి) శివస్తోత్రం (సి) రామకథ

**4. సీతకు విశ్వాసం కలిగించడానికి హనుమ రాముణ్ణి వర్ణిస్తూ, ఎందులో చెప్పిన శుభలక్షణాలన్నీ రాముడిలో వున్నాయని సాంకేతిక పదజాలంతో చెప్పాడు?**

(ఎ) సాముద్రిక శాస్త్రం (బి) సంఖ్యాశాస్త్రం (సి) మనుధర్మశాస్త్రం

**5. సీత శోకం అంతం చేయాలనుకుని, వెంటనే రాముని వద్దకు సీతను ఎలా తీసుకువెడతానని హనుమ అన్నాడు?**

# 53

**1. లంకను ముట్టడించడానికి అంత సైన్యంగానీ, రామలక్ష్మణులుగానీ రావడం గురించి, సీత హనుమను దేని గురించి అడిగింది?**

(ఎ) వారి సంఖ్య గురించి (బి) సముద్రాన్ని ఎలా దాటగలరు అని

(సి) కాల పరిస్థితుల గురించి

**2. సీతను చూసినట్లు రాముడికి నమ్మకం కలిగించే గుర్తు ఏదైనా ఇమ్మన్న హనుమకు సీత ఏమిచ్చింది?**

(ఎ) తలపైని పాపిట బిళ్ళ

(బి) కొంగుముడిలో దాచిన చూడామణి (సి) చేతి ఉంగరం

**3. ఇంకేమైనా గుర్తు ఇమ్మని కోరిన హనుమకు, సీత తనకీ రాముడికి మాత్రమే తెలిసిన ఎన్ని వృత్తాంతాలు చెప్పింది?**

(ఎ) పదునాలుగు (బి) అయిదు (సి) రెండు

**4. తానింక ఎన్నాళ్ళకంటే బ్రతకనని సీత హనుమంతుడిని రాముడితో చెప్పమంది?**

(ఎ) ఆరునెలలు (బి) మండల రోజులు

(సి) ఒక్క నెలరోజులు

**5. అశోకవనాన్ని ధ్వంసం చేస్తున్న కోతిని పట్టి బంధించమని రావణుడు ఎందరు కింకరులను పంపాడు?**

# 54

**1. అశోకవనం ముఖద్వారానికి వున్న దేనిని హనుమ ఊడబీకి దానితో మహావీరుడైన జంబుమాలిని చంపాడు?**

(ఎ) ఇనుప గడియ (బి) ఇనుప గుండు (సి) ఇనుప గడప

**2. "మన శత్రువులెవరో గొప్ప జీవిని సృష్టించి దానికి వానర రూపం ఇచ్చి పంపారు. మీరు ఆత్మరక్షణ చేసుకుంటూ ఆ వానరుని బంధించండి" అని రావణుడు ఎవరితో అన్నాడు?**

(ఎ) ఏడుగురు మంత్రిపుత్రులతో

(బి) పంచసేనాగ్ర నాయకులతో

(సి) అంతఃపుర స్త్రీలతో

**3. హనుమంతుడు – పాదాలు పట్టుకుని అనేకసార్లు గిరగిరా తిప్పి నేలకు వేసి కొట్టి చంపిన రావణుని కుమారుని పేరేమిటి?**

(ఎ) అకంపనుడు (బి) వజ్రదంష్ట్రుడు (సి) అక్షుడు

**4. ఇంద్రజిత్తు ప్రయోగించిన దేనికి హనుమ లొంగిపోయాడు?**

(ఎ) బ్రహ్మాస్త్రం (బి) మాయకు (సి) వాయువ్యాస్త్రం

**5. ఈ వానరుడెవరో తెలుసుకో అని రావణుడు ఎవరికి చెప్పాడు?**

# 55

**1. పూర్వం తాను కైలాసపర్వతాన్ని కదిపినప్పుడు కోపించి శపించిన ఎవరిగా రావణుడు హనుమను చూసి ఇలా అనుకున్నాడు?**

(ఎ) గణపతా లేక కుమారస్వామియా?

(బి) నందీశ్వరుడా? లేక బాణాసురుడా?

(సి) రంభా? లేక ఊర్వశా?

**2. హనుమ రావణుడితో "సీత రూపంలో ఉన్న దీనిని నీ అంతట నువ్వే మెడకు చుట్టుకోకు" అని సీతను దేనితో పోల్చాడు?**

(ఎ) కాలపాశం (బి) విషలతిక (సి) ఉరితాడు

**3. దూతవధ అధర్మమని రావణుడికి నచ్చచెప్పింది ఎవరు?**

(ఎ) ప్రహస్తుడు (బి) విభీషణుడు (సి) ఇంద్రజిత్తు

**4. వానరులకు ఏది చాలా ఇష్టం అని రావణుడు అన్నాడు?**

(ఎ) తోక (బి) అరటిపండు (సి) తలలో పేను

**5. తానే గనుక పతివ్రతనైతే హనుమకు బాధ కలుగకుండా చూడమని సీత ఎవరిని ప్రార్థించింది?**

# 56

**1.** **తోకనుంచి నిలువెత్తు మంటలు లేస్తున్నా, హనుమంతుడికి తోక చివర ఏమి పెట్టినట్లుంది?**

(ఎ) బండరాయి (బి) తంగేటి జున్ను (సి) మంచుముద్ద

**2.** **హనుమంతుడు తన తోకను సముద్రంలో ముంచి మంటలార్పి ఎక్కడికి ఎగిరాడు?**

(ఎ) త్రికూట పర్వత శిఖరాగ్రం మీదకి

(బి) సీత కూర్చున్న అశోకవృక్షం పైకి

(సి) జాంబవంతుడున్న చోటికి

**3.** **'ఆహా! ఆశ్చర్యం! లంకానగరం మొత్తం కాలిపోతోంది. భయంకరమైన అగ్ని జ్వాలలు సీతను మాత్రం దహించడం లేదు'– అంటూ ఆకాశంలో సంచరిస్తున్న ఎవరి మాటలు హనుమకు వినిపించాయి?**

(ఎ) విహంగములు (బి) ఇంద్రజిత్తు (సి) చారణులు

**4.** **హనుమ ఏ మహాపర్వతం ఎక్కి, అనువైన ప్రదేశం చూసుకుని, ఉత్తరదిక్కుకు తిరిగి, గాలిలోకి ఎగిరి, మార్గమధ్యంలో మైనాకుడిని స్పృశించి అవతలి తీరం చేరాడు.**

(ఎ) అరిష్టము (బి) హిమాలయము (సి) మహేంద్రపర్వతం

**5.** **'సీతను చూసాము కానీ తీసుకురాలేదు అని చెప్పడం పరాక్రమవంతులకు తగని పని. మనమందరం లంకకు వెళ్ళి రాక్షసులను జయించి సీతాదేవిని సగౌరవంగా తీసుకుని వెళ్ళి, రామునికి దర్శనం చేయడం తగిన పని' అన్నదెవరు?**

# 57

1. **"మనం రాముడి మనస్సులో ఏముందో తెలుసుకుని ప్రవర్తించాలి. అందువలన రాముడికి ఈ వార్త చెప్పి అతడు ఎలా ఆదేశిస్తే అలా చేద్దాం" అన్నదెవరు?**

   (ఎ) లక్ష్మణుడు (బి) జాంబవంతుడు (సి) సుగ్రీవుడు

2. **సీత కనిపించిందనే ఆనందంతో, ఏ వనంలోకి ప్రవేశించి మధువు తాగడానికి అనుమతించమని వానరులు అంగదుడిని కోరారు?**

   (ఎ) ప్రస్రవణం (బి) మధువనం (సి) బృందావనం

3. **తమను అడ్డుకున్నందుకు వానరులు కొట్టిన వనపాలురకు నాయకుడైన వానరవీరుడి పేరేమిటి?**

   (ఎ) కాలకేయుడు (బి) మధుకైటభుడు (సి) దధిముఖుడు

4. **సీత ఇచ్చిన దేన్ని హనుమ రామునికి ఇవ్వగా "సుగ్రీవా! దూడను చూసి ఆవు ఎలా కరిగిపోతుందో అలా దీనిని చూసి మనస్సు కరిగిపోతోంది" అని రాముడు అన్నాడు?**

   (ఎ) చూడామణి (బి) నూపురం (సి) వరమాల

5. **జనకుడు చేసిన యజ్ఞానికి సంతోషించి స్వయంగా చూడామణిని ఆ మహారాజుకి ఇచ్చిందెవరు?**

# 58

1. **"వాయువు, గరుడుడు, హనుమంతుడూ తప్పితే ఈ సముద్రాన్ని దాటి వెళ్లి క్షేమంగా తిరిగి రాగల నాలుగవవాడు కనిపించడం లేదు" అని అన్నది ఎవరు?**
(ఎ) సుగ్రీవుడు (బి) లక్ష్మణుడు (సి) రాముడు

2. **"ఇంతటి ప్రియ వార్తను చెప్పినవాడికి ఇవ్వవలసినంత గొప్ప పారితోషికాన్ని ఇవ్వలేకపోతున్నాను. ఇంతటి మహాత్ముడికి ఈ సమయంలో నా సర్వస్వమైన దీనిని మాత్రమే ఇస్తున్నాను" అంటూ రాముడు హనుమకు ఏమిచ్చాడు?**
(ఎ) చూడామణి (బి) కౌగిలింత (సి) రామబాణం

3. **హనుమ ఏమి కావడం వల్ల, లంకను గురించి రామునికి– యుద్ధతంత్రం బాగా తెలిసిన మహావీరుడికి చెప్పవలసినట్లు చెప్పాడు?**
(ఎ) వానరుడు (బి) వాక్యకోవిదుడు (సి) సేవకుడు

4. **"ఇప్పుడు మధ్యాహ్నమయింది, సూర్యుడు ఆకాశం మధ్యలో వున్నాడు" అంటూ రాముడు వెంటనే బయలుదేరుదామని సుగ్రీవునికి ఆదేశమిచ్చిన రోజు విజయసూచకంగా ఏ నక్షత్రం వుంది?**
(ఎ) ఉత్తర ఫల్గుని (బి) ఆశ్లేష (సి) శతభిషం

5. **ఎవరు ఏ పని చేయాలో చకచకా వ్యూహంపన్ని చెప్పినది ఎవరు?**

# 59

**1. లక్షమంది వానరులతో ముందు నడిచి సైన్యానికి మార్గం చూపించడానికి రాముడు నియుక్తం చేసినది ఎవరిని?**

(ఎ) సుగ్రీవుడిని (బి) నీలుడుని

(సి) లక్ష్మణుని

**2. సేన కుడి పార్శ్వాన్ని రక్షణ చేయడానికి నియమింపబడినది ఎవరు?**

(ఎ) అంగదుడు (బి) ఋషభుడు

(సి) హనుమ

**3. సేన ఎడమ పార్శ్వాన్ని రక్షణ చేయడానికి నియుక్తమైనది ఎవరు?**

(ఎ) గజుడు (బి) గంధమాదనుడు

(సి) గవయుడు

**4. జాంబవంతుడూ, సుషేణుడు, వేగవంతుడూ సేనలో ఏ భాగాన్ని రక్షణ చేసేందుకు నియమితులయ్యారు?**

(ఎ) అగ్రభాగం (బి) మధ్యభాగం

(సి) మొత్తంగా

**5. దక్షిణ సముద్ర తీరంలో సైన్యం విశ్రమించాలని రాముడు చెప్పగా, సుగ్రీవుడు సైన్యాన్ని ఎన్ని భాగాలుగా విభజించి విడిది చేయించాడు?**

# 60

1. **"అనేకమంది వానరవీరులతో రామలక్ష్మణులు లంకపైకి వస్తున్నారు. ఏదో ఉపాయంతో సముద్రాన్ని దాటినా దాటగలరు" అంటూ రావణుడు వారు పరాక్రమంతో ఎలా దాటి రాగలరని మంత్రులతో అన్నాడు?**
(ఎ) పడవలు నిర్మించుకుని (బి) నీరు ఎండిపోయేలా చేసి నడిచి
(సి) జలాంతర్గామి పద్ధతిలో

2. **"మనని ఎవరేమి చేయగలరు అని ధీమాతో మనం ఆదమరచివుండగా ఆ వానరుడు దొంగదెబ్బ తీసాడు. లేకుంటే నేను జీవించివుండగా ప్రాణాలతో వెళ్ళేవాడు కాదు. నువ్వు నిశ్చింతగా వుండు. భూమిమీద వానరుడు అనేవాడు లేకుండా చంపుతాను" అని రావణునితో అన్నది ఎవరు?**
(ఎ) ఇంద్రజిత్తు (బి) సేనాధిపతి ప్రహస్తుడు (సి) కుంభకర్ణుడు

3. **తానొక్కడే వెళ్ళి శత్రువులందరినీ చంపివస్తానని దుర్ముఖుడు, వజ్రదంష్ట్రుడు అన్నట్లే తానూ అదే మాట చెప్పిన కుంభకర్ణుడి కొడుకు ఎవరు?**
(ఎ) శుంభుడు (బి) లంబకర్ణుడు (సి) నికుంభుడు

4. **"మహారాజు ఒంటరిగా ఉన్న సీతను అపహరించి తెచ్చాడు. ఆమె వలన మనకింత ఆపద వచ్చింది. ఆమెను వెనక్కి పంపేస్తే సమస్య తీరిపోతుంది. అప్పుడు యుద్ధమే అవసరం లేదు" అని మాటలాడింది ఎవరు?**
(ఎ) మండోదరి (బి) విభీషణుడు (సి) త్రిజట

5. **"సీతను తిరిగి ఇచ్చే ప్రసక్తి లేదు. సీత నా వద్దనే వుండాలి. రామలక్ష్మణులను వధించాలి. ఈ రెండూ జరిగేందుకు తగిన ఆలోచన చేసి చెప్పండి" అన్న రావణ ప్రసంగం విని ఎవరికి కోపం వచ్చింది?**

# 61

1. "మహారాజా! నువ్వు మహాబలశాలివి. సామదానభేదాల కంటే దండమే సరైన ఉపాయం. శత్రువు గురించి ఆలోచించకు. కుంభకర్ణుడు, ఇంద్రజిత్తు వుండగా రాక్షస సైన్యం ముందు ఎవరూ నిలువలేరు" అని రావణుడికి నచ్చే విధంగా మాట్లాడింది ఎవరు?
(ఎ) కుంభకర్ణుడు (బి) మహాపార్శ్వుడు (సి) ప్రహస్తుడు

2. "మంత్రివర్యులారా! మా వంశంలో బలం, శౌర్యం, పరాక్రమం లేనివాడు మా పినతండ్రి విభీషణుడొక్కడే" అన్నది ఎవరు?
(ఎ) రావణుడు (బి) అక్షుడు (సి) ఇంద్రజిత్తు

3. "రామా! ఇతడు క్రూరుడైన రావణుడికి తమ్ముడు. రాక్షసుడు. ఇతడూ క్రూరుడే అయివుంటాడు. ఇతడు రావణుడి గూఢచారి అయి వుండవచ్చు. కాకుల మధ్య చేరిన గుడ్లగూబలా మనకు హాని చేస్తాడు. ఇతడికి తగిన దండన ఇచ్చి పంపించి వెయ్యి" అని రాముడితో అన్నది ఎవరు?
(ఎ) లక్ష్మణుడు (బి) సుగ్రీవుడు (సి) హనుమంతుడు

4. లంకలో కామరూపులూ, రక్తమాంసాలు తినేవాళ్ళూ ఎంతమంది రాక్షసులున్నారని విభీషణుడు చెప్పాడు?
(ఎ) పన్నెండు లక్షలు (బి) కోటీ ఎనభై లక్షలు (సి) పదివేల కోట్లు

5. లక్ష్మణుడు దేనితో విభీషణుడిని లంకా రాజ్యానికి రాజుగా అభిషేకించాడు?

# 62

1. **వీరిలో ఏ గూఢచారి ఆకాశంలో చాలా ఎత్తున సంచరిస్తూ, వానర సైన్యాన్ని పరిశీలించి నేరుగా రావణుడి వద్దకు వెళ్ళాడు?**

   (ఎ) శార్దూలుడు (బి) అకంపనుడు (సి) మణిభద్రుడు

2. **తనకు అనవసరమైన యుద్ధంలో తలదూర్చక కిష్కింధకు తిరిగి వెళ్ళిపొమ్మని నిర్భయంగా సుగ్రీవుడికి సందేశం చెప్పమని రావణుడు పంపించిన తెలివైన రాక్షసుడు ఎవరు?**

   (ఎ) బకుడు (బి) శుకుడు (సి) నిశ్శంకుడు

3. **"రాజా! వీడు చాలాసేపు ఆకాశంలో వుండి మన సైన్యాన్ని గమనించాడు. దూత అనే సాకుతో వచ్చిన గూఢచారి. వీడిని తిరిగి లంకకు వెళ్ళనివ్వడం మంచిది కాదు" అని సుగ్రీవునితో అన్నది ఎవరు?**

   (ఎ) హనుమ (బి) జాంబవంతుడు (సి) అంగదుడు

4. **ఎన్నిరోజులు మౌనం పాటించి యధావిధిగా పూజించినా సముద్రుడి నుంచి ఏ విధమైన స్పందనా రాక కోపంతో రాముడి కళ్ళు ఎర్రబడ్డాయి?**

   (ఎ) మూడురోజులు (బి) వారంరోజులు (సి) పక్షం రోజులు

5. **"లోతుగా దాటశక్యం కాకుండా వుండడం నా స్వభావం. నీ కోసం లోతులేకుండా వుండడం నా స్వభావానికి విరుద్ధం" అంటూ విశ్వకర్మ కుమారుడైన ఏ వానర నాయకుడిచే తన మీద వారధిని నిర్మింపచేయమని సముద్రుడన్నాడు.**

# 63

**1.** **తన నీటిని త్రాగుతున్న అభీరులు మొదలైన దస్యువుల స్పర్శ భరించలేని సముద్రుడు, రాముని బ్రహ్మాస్త్రాన్ని–ఉత్తరంలోని ఏ ప్రాంతం మీద ప్రయోగించమని కోరాడు?**

(ఎ) హిమవన్నగం (బి) కైలాస మన్యం (సి) ద్రుమకుల్యం

**2.** **స్వయానా విశ్వకర్మే దిగివచ్చి నిర్మించాడా అనిపించేలా నిర్మితమైన సేతువు పొడవు వందయోజనాలైతే, వెడల్పు ఎన్ని యోజనాలు?**

(ఎ) పది (బి) ఇరవై అయిదు (సి) యాభై

**3.** **రాముడు సైన్యాన్ని ఎలా నిలబెట్టాలని నిర్ణయించి సేనానాయకులను ఆజ్ఞాపించాడు?**

(ఎ) పద్మవ్యూహంలో (బి) గరుడవ్యూహంలో (సి) చక్రవ్యూహంలో

**4.** **రావణుని ఆనతి ననుసరించి వానరరూపాలు ధరించి వానరసైన్యంలో ప్రవేశించింది ఎవరు?**

(ఎ) ఖరదూషణులు (బి) మహోదర అకంపనులు

(సి) శుకసారణులు

**5.** **శత్రుబలం విశేషంగా వుందని కలవరపడిన రావణుడు, మాయావిద్యతో రాముడి శిరస్సూ, ధనుస్సూ చేసి తీసుకురమ్మని ఎవరిని పిలిచి చెప్పాడు?**

# 64

**1.** **"భార్యలో దోషం వుంటేనే భర్త ఆమెకంటే ముందు మరణిస్తాడు. పూర్వం ఎవరో చేస్తున్న కన్యాదానానికి నేను పదేపదే అడ్డుపడి వుంటాను. అందుకే ఈనాడు ఇంత దుఃఖం అనుభవిస్తున్నాను" అని భ్రమప్రమాదానికి లోనై, విలపించింది ఎవరు?**

(ఎ) మండోదరి (బి) సీత (సి) తార

**2.** **"రామలక్ష్మణులు క్షేమంగా ఉన్నారు. నేను చూసి వచ్చాను" అని సీతకు ధైర్యం చెప్పిన ఆమె ప్రియసఖి ఎవరు?**

(ఎ) లకుమ (బి) సరమ (సి) కైకసి

**3.** **రావణుడిని యుద్ధానికి దిగవద్దని చెప్పిన అతని మాతామహుడు ఎవరు?**

(ఎ) అవిద్ధుడు (బి) విరూపాక్షుడు (సి) మాల్యవంతుడు

**4.** **ఎవరి అనుచరులు పక్షి రూపాల్లో లంకలో ప్రవేశించి, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లన్నీ పరిశీలించి వచ్చి- రాముడికి చెప్పారు?**

(ఎ) నీలుడు (బి) సముద్రుడు (సి) విభీషణుడు

**5.** **యుద్ధ ప్రణాళిక సిద్ధమయ్యాక రాముడు ఏ పర్వతాన్ని ఎక్కి లంకను చూడాలనుకున్నాడు?**

# 65

**1. సువేల పర్వతం మీదనుంచి త్రికూట పర్వతం మీదకు దుమికి రావణుడి ముందు వాలింది ఎవరు?**

(ఎ) సుగ్రీవుడు (బి) హనుమంతుడు (సి) జాంబవంతుడు

**2. "ఎంత పని చేసావు? ప్రభువులు ఇలా చెయ్యకూడదు. పెద్ద సాహసానికి ఒడిగట్టావు. మాకందరికీ అందోళన కలిగించావు. ఇకపై ఎన్నడూ ఇటువంటి పనిచేయకు" అని అన్నది ఎవరు?**

(ఎ) లక్ష్మణుడు (బి) రాముడు (సి) విభీషణుడు

**3. వానర ముఖ్యులతో, విభీషణుడితో మరోసారి సమావేశమయ్యాక రాముడు-రావణుని వద్దకు తన రాయబారిగా ఎవరిని పంపాడు?**

(ఎ) హనుమ (బి) విభీషణుడు (సి) అంగదుడు

**4. రాక్షససైన్యం బంగారు దండాలతో ఏమి మ్రోగిస్తూ యుద్ధానికై మహాప్రవాహంలా నాలుగు ద్వారాల నుంచీ బయటకు వచ్చారు?**

(ఎ) పుష్కరభేరీలు (బి) వీరశంఖాలు (సి) పుర్రెబూరాలు

**5. అంగదుడితో పరాభవం చెందిన ఇంద్రజిత్తు, ఎదురుగా నిలిచి యుద్ధం చేసి ప్రయోజనం లేదని, ఏమి ఉపయోగించి అదృశ్యుడై ఆకాశంలో నిలిచాడు?**

# 66

**1.** **ఆ రాక్షసుడు ఎడతెరపి లేకుండా బాణాలు వేసి రామలక్ష్మణులను కదలకుండా చేసాడు. శరీరంలో అంగుళం స్థలం కూడా మిగలకుండా వారిని బాణాలతో నింపేశాడు. శరీరం వశం తప్పి ఆ మహావీరులు నేలపైకి ఒరిగిపోయారు. ఆ రాక్షసుడు ఎవరు?**

(ఎ) రావణుడు (బి) కుంభకర్ణుడు (సి) ఇంద్రజిత్తు

**2.** **రాక్షసమాయ తొలగించే మంత్రాలు చదివి, నీటిని అభిమంత్రించి, ఆ నీటితో విభీషణుడు ఎవరి కళ్ళు తుడిచాడు?**

(ఎ) రామలక్ష్మణులవి (బి) సుగ్రీవుడివి (సి) హనుమంతుడివి

**3.** **"సైన్యం నన్ను చూసి ఇంద్రజిత్తు అని భయపడుతోంది. వారికి ధైర్యం చెప్పి వస్తాను" అని సైన్యంలోకి వెళ్ళింది ఎవరు?**

(ఎ) జంబుమాలి (బి) నీలుడు (సి) విభీషణుడు

**4.** **'ఆమెను పుష్పకవిమానం ఎక్కించి యుద్ధరంగానికి తీసుకువెళ్ళండి' అని ఎవరి గురించి రావణుడు అదేశించాడు?**

(ఎ) సీతను (బి) మండోదరిని (సి) రంభను

**5.** **"ఈ విమానం పవిత్రమైంది. నీ భర్త మరణిస్తే ఇది నిన్ను మొయ్యదు. నా మాట నమ్ము" అన్నది ఎవరు?**

# 67

**1. ఎవరు మరణించారన్న భావనతో "ఇంక నాకు సీత ఎందుకు? రాజ్యం ఎందుకు?"అంటూ రాముడు దుఃఖించాడు**

(ఎ) హనుమ (బి) లక్ష్మణుడు (సి) సుగ్రీవుడు

**2. పర్వతాలు కదలిపోయేలా, మహావృక్షాలు ఎగిరిపోయేలా, గాలి ప్రచండంగా వీచి, ఆ గాలి స్వభావం తెలిసిన సర్పాలన్నీ భూమిమీద నుంచి పారిపోయి సముద్రంలో దాగేలా, అగ్నిలా వెలిగిపోతూ అక్కడ దిగింది ఎవరు?**

(ఎ) తక్షకుడు (బి) గరుత్మంతుడు (సి) వాయుదేవుడు

**3. "కపటంగా యుద్ధం చేయడం రాక్షసుల బలం, ధర్మంగా యుద్ధం చేయడం నీ బలం. రాక్షసులది వక్రస్వభావం, వారితో యుద్ధంలో జాగ్రత్తగా వుండాలి" అని ఎవరు ఎవరితో అన్నారు.**

(ఎ) ఇంద్రజిత్తు సుగ్రీవునితో (బి) వాయువు హనుమతో

(సి) గరుత్మంతుడు రామునితో

**4. 'ఇంద్రజిత్తు శరబంధంలో చిక్కి దశరథనందనులు బయటపడ్డారంటే మనకున్న బలమంతా వారి బలం ముందు సంశయాస్పదమే అనిపిస్తోంది' అనుకున్న రావణుడు వెంటనే యుద్ధానికి ఎవరిని పంపాడు?**

(ఎ) ప్రహస్తుడు (బి) ధూమ్రాక్షుడు (సి) కుంభకర్ణుడు

**5. ధూమ్రాక్షుని వధించింది ఎవరు?**

# 68

**1. వజ్రదంష్ట్రుడిని వధించింది ఎవరు?**

(ఎ) అంగదుడు (బి) జాంబవంతుడు

(సి) నీలుడు

**2. అకంపనుడు ఎవరి చేతిలో మరణించాడు?**

(ఎ) హనుమంతుడు (బి) సుగ్రీవుడు

(సి) లక్ష్మణుడు

**3. "ఈ వానరులు చపలులు. వాళ్ళ స్వభావం చంచలం. వాళ్ళకి యుద్ధశిక్షణ లేదు. నువ్వు సింహనాదం చేస్తే చాలు, వాళ్ళు గుండె పగిలి మరణిస్తారు. ఆ తరువాత రామలక్ష్మణులు నీ వశమైపోతారు" అంటూ రావణుడు ఎవరిని యుద్ధానికి పంపాడు?**

(ఎ) ప్రహస్తుడు (బి) ఇంద్రజిత్తు

(సి) వజ్రదంష్ట్రుడు

**4. రావణ సైన్యాధిపతి యుద్ధానికి నగరం ఏ ద్వారం నుంచి బయటకు వచ్చాడు?**

(ఎ) తూర్పు (బి) పడమర

(సి) ఉత్తర ద్వారం

**5. రావణ సైన్యాధిపతి ప్రహస్తుడు ఎవరి చేతిలో మరణించాడు?**

# 69

1. గొప్ప సైన్యాన్ని, మహావీరులని వెంట బెట్టుకుని స్వయంగా యుద్ధరంగంలోకి దిగిన రావణుడిని సమీపంగా చూసిన రాముడు దేనికి ఆశ్చర్యపోయాడు?

   (ఎ) రూపలావణ్యాలకు (బి) వజ్రాభరణాల అలంకరణకు

   (సి) రావణుడి తేజస్సుకి

2. రావణుడిని చంపేందుకు అనుమతి ఇమ్మని కోరితే ఎవరికి తగు జాగ్రత్తలు చెప్పి రాముడు అనుమతించాడు.

   (ఎ) సుగ్రీవునికి (బి) హనుమకి (సి) లక్ష్మణుడికి

3. "నీ కుమారుడు అక్షుడిని ఒకే దెబ్బతో చంపాను. అది గుర్తుచేసుకో" అని యుద్ధరంగంలో రావణుడితో హెచ్చరికగా అన్నది ఎవరు?

   (ఎ) నీలుడు (బి) అంగదుడు (సి) హనుమంతుడు

4. అరచేతితో ఎవరు కొట్టిన దెబ్బకు తీవ్రమైన భూకంపానికి ఊగిపోయిన పర్వతంలా రావణుడు ఊగిపోయి తేరుకుని "బాగు! బాగు! పరాక్రమంలో మెచ్చుకోదగిన శత్రువువి" అని ప్రశంసించాడు.

   (ఎ) రాముడు (బి) లక్ష్మణుడు (సి) హనుమంతుడు

5. రావణుడి ధనుస్సు విరిచి, మరో ధనుస్సు అందుకోబోతుంటే మూడు బాణాలతో తీవ్రంగా గాయపరచి, రావణుడిని స్పృహ కోల్పోయేలా చేసినది ఎవరు?

# 70

**1.** **ఒక అర్ధచంద్ర బాణం ప్రయోగించి రావణుడి కిరీటం ఎగరగొట్టి, దర్పం కోల్పోయేలా చేసి, "ఈరోజు చాలా శ్రమపడ్డావు. అనేకమంది మహావీరులతో యుద్ధం చేసి అలసిపోయి వున్నావు. అందుచేత నిన్ను ఇప్పుడు చంపను. వెనక్కి వెళ్ళి లంకలో సేదదీర్చుకో" అంటూ మరునాటికి రమ్మని ఔదార్యం చూపినది ఎవరు?**

(ఎ) రాముడు (బి) లక్ష్మణుడు (సి) సుగ్రీవుడు

**2.** **తన వంశీయుల చేతలోనే రావణుడికి మరణం వుంటుందని శపించిన ఇక్ష్వాకు వంశస్థుడి పేరేమిటి?**

(ఎ) రఘువు (బి) అనరణ్యుడు (సి) దిలీపుడు

**3.** **తన నివాసంలో కుంభకర్ణుడు దేనిమీద నిద్రిస్తూ, లేపవచ్చిన రాక్షసులకు కనిపించాడు?**

(ఎ) కటికనేల (బి) బంగరుగొలుసుల తూగుటుయ్యాల

(సి) రత్నకాంచన నిర్మితమైన పెద్ద చపటా

**4.** **ఆ మహాకాయుడి నుంచి వెలువడే వేటికి ఎగిరిపోతూ నిలదొక్కుకుని రాక్షసులంతా లోపలకు వెళ్ళారు.**

(ఎ) కేశాల కదలికలకి (బి) ఉచ్ఛ్వాస నిశ్వాసాలకు

(సి) గురక హోరుకి

**5.** **అరిచినా, కరిచినా, అనేక ఆయుధాలతో కొట్టినా, చెవులలో నీరు పోసినా లేవని కుంభకర్ణుడికి చివరకు ఎన్ని సంఖ్యల వేటిని తనపై పరిగెత్తించిన స్పర్శకు మెలకువ వచ్చింది?**

# 71

**1. "నన్ను ఎందుకు నిద్రలేపారు? రాజు క్షేమమేనా? శత్రువుల వలన భయమేమీ లేదు కదా?" అని అడిగిన కుంభకర్ణుడికి వినయంగా సమాధానం చెప్పిన సేనానాయకుడు ఎవరు?**

(ఎ) నికుంభుడు బి) యూపాక్షుడు (సి) విద్రోహుడు

**2. లంకలో వున్న వేటికంటే కుంభకర్ణుడు ఎత్తుగా వుండడం వల్ల లంక బయటవున్న వానరులకు కూడా కనిపించాడు?**

(ఎ) ఎత్తయిన చెట్లు (బి) ఎత్తయిన భవనాలు

(సి) ఎత్తయిన కొండలు

**3. "విభీషణా! ఇంత ప్రాణిని నేనెన్నడూ చూడలేదు. ఇతడెవరు?"అని అడిగినది ఎవరు?**

(ఎ) సుగ్రీవుడు (బి) లక్ష్మణుడు (సి) రాముడు

**4. "ఇతడు ఆరుమాసాలు నిద్రపోతాడు. ఆ తరువాత ఒక్కరోజు మేల్కొంటాడు. ఆ ఒక్కరోజు ఇతడు దొరికిన ప్రతి జీవినీ తినేస్తాడు" అని కుంభకర్ణునికి నియమం పెట్టినది ఎవరు?**

(ఎ) శివుడు (బి) విష్ణువు (సి) బ్రహ్మ

**5. కుంభకర్ణుడు జీవికాక మరేమిటని నీలుడు వానరులకు చెప్పాడు?**

# 72

1. **సామదానభేద దండోపాయాలతోపాటు, ఏది అయిదో సాధనంగా చెప్పి, వాటిని తగిన రీతిలో సేవిస్తే ఆపదలు రావు అని రావణుడితో కుంభకర్ణుడు అన్నాడు?**
(ఎ) అవిమృశ్యకారిత్వం (బి) పరిహాస ఖేలనము
(సి) కర్మారంభోపాయము

2. **'చెయ్యవలసిన పని చెడిపోయి బాధపడుతున్న దీనుణ్ణి ఆదుకున్నవాడే స్నేహితుడు. నీతి తప్పి ప్రమాదంలో పడినవాణ్ణి కాపాడేవాడు బంధువు" అని అన్నది ఎవరు?**
(ఎ) సుగ్రీవుడు (బి) విభీషణుడు (సి) రావణుడు

3. **కుంభకర్ణుడికి బాహుపురులు కట్టించి, చంద్రుడి వంటి హారం మెడలో వేసి, బంగారు కవచం తొడిగింది ఎవరు?**
(ఎ) మండోదరి (బి) రావణుడు (సి) కుంభకర్ణుని తల్లి

4. **అన్నగారికి ప్రదక్షిణ నమస్కారాలు చేసి యుద్ధానికి బయలుదేరిన కుంభకర్ణుడు ధరించిన ఆయుధం ఏమిటి?**
(ఎ) ఇనుపగద (బి) ఇనుముతో చేసిన మహాశూలం
(సి) గొలుసుతో తిప్పే ఇనుపగుండు

5. **సంహరించవలసివచ్చిన వానరులు తమ వనాలకి, ఉద్యానవనాలకి ఎలాంటి వారని కుంభకర్ణుడు అన్నాడు?**

# 73

**1. కుంభకర్ణుడు ఎవరిని శూలంతో గుండెల మీద కొట్టగా రక్తం కక్కుతూ కిందపడిపోయి కొంతసేపటికి స్పృహవచ్చి లేవడం జరిగింది?**

(ఎ) హనుమ (బి) నీలుడు (సి) అంగదుడు

**2. తానలా చేస్తే ఇక యుద్ధం సాగదనే నమ్మకంతో ఒక పర్వత శిఖరం పెకలించి, దానితో స్పృహ తప్పేలా కొట్టి, ఎవరిని ఎత్తుకుని కుంభకర్ణుడు మెరుపులా లంకవైపు వెళ్ళిపోయాడు?**

(ఎ) సుగ్రీవుడిని (బి) లక్ష్మణుడిని (సి) విభీషణుడిని

**3. "నేను విరాధుణ్ణి, కబంధుణ్ణి, ఖరుణ్ణి కాను. ఒక్క బాణంతో చంపేసేందుకు వాలిని కాను. మారీచుణ్ణి కానే కాను. నేను కుంభకర్ణుడిని" అని కుంభకర్ణుడు ఎవరితో అన్నాడు?**

(ఎ) రాముడితో (బి) లక్ష్మణుడితో (సి) రావణుడితో

**4. రాముడు వాయవ్యాస్త్ర, ఐంద్రాస్త్రాలతో కుంభకర్ణుడి భుజాలూ, రెండు అర్ధచంద్రబాణాలతో అతని పాదాలూ ఖండించి, అయినా తొడలతో దేకుతూ బడబాగ్ని వంటి నోరు తెరచి మీదకు వస్తున్న కుంభకర్ణుడి శిరస్సు ఖండించి, తన బాణం వేగానికి పర్వతశిఖరమంత శిరస్సు-దేన్ని బద్దలు కొట్టుకుంటూ పోయిపడేలా చేశాడు?**

(ఎ) లంకానగర ప్రాకారాన్ని

(బి) సువేల పర్వతాన్ని (సి) రావణుడి సింహాసనాన్ని

**5. కుంభకర్ణుడు, ప్రహస్తుడు మరణించడంతో, ధార్మికుడైన ఎవరిని తిరస్కరించినందుకు, అవమానించినందుకు కర్మఫలంగా తనకీ శోకం సంప్రాప్తించిందని రావణుడు విలపించాడు?**

# 74

1. **"వీరాధివీరుడివి, బ్రహ్మనుంచి వరాలు పొందిన అజేయుడివి. వీరమరణం పొందిన పినతండ్రి కోసం విచారిస్తూ విలపించడం నీకు తగదు" అని రావణుడికి ధైర్యం చెప్పింది ఎవరు?**
   (ఎ) అతికాయుడు (బి) దేవాంతకుడు (సి) త్రిశిరస్సు

2. **యుద్ధానికి ముందు ఇంద్రజిత్తు చేసిన భయంకరమైన హోమం ఏమిటి?**
   (ఎ) శవార్పణ హోమం (బి) అభిచారహోమం (సి) కపాల హోమం

3. **ఇంద్రజిత్తు ఏ అస్త్రాన్ని ఆవాహన చేసి తన ధనుస్సునూ, ఆయుధాలనూ, రథాన్నీ అభిమంత్రించాడు? రథం ఎక్కి అదృశ్యుడై ఆకాశమార్గంలో వెళ్ళాడు?**
   (ఎ) బ్రహ్మాస్త్రం (బి) త్రిశక్తాస్త్రం (సి) చక్రాస్త్రం

4. **"మనం కూడా ఈ అస్త్రాన్ని గౌరవించి వీడు కొట్టే దెబ్బలు సహించాలి. ఇతడి దెబ్బలకి కొద్దిసేపట్లో మనకు స్పృహ తప్పుతుంది. మనం పడిపోగానే విజయం సాధించాననుకుని వీడు సంతోషంగా లంకలోకి వెళ్ళిపోతాడు"అని ఎవరితో ఎవరన్నారు?**
   (ఎ) సుగ్రీవునితో విభీషణుడు (బి) లక్ష్మణునితో రాముడు
   (సి) హనుమతో అంగదుడు

5. **"విభీషణా! బాణాలదెబ్బకి నాకేమీ కనబడటం లేదు. కంఠస్వరం వలన నిన్ను గుర్తుపట్టాను. నాయనా! హనుమంతుడు ప్రాణాలతో ఉన్నాడా?" అని అడిగింది ఎవరు?**

# 75

1. **“హనుమంతుడు ఒక్కడు జీవించి వుంటే సైన్యమంతా మరణించినా మరణించనట్లే! అతడి ప్రాణం పోతే సైన్యమంతా జీవించివున్నా మరణించినట్లే. వాయునందనుడు ప్రాణాలతో వుంటే మనమందరం కోలుకుంటామని ఆశ వుంటుంది” అని ఎవరితో ఎవరు అన్నారు?**
   (ఎ) విభీషణునితో జాంబవంతుడు
   (బి) నీలునితో సుగ్రీవుడు
   (సి) లక్ష్మణునితో రాముడు

2. **హిమాలయాల్లో కైలాసపర్వతానికి, ఋషభ పర్వతానికి మధ్య ఏ పర్వతం వుంటుందని జాంబవంతుడు హనుమకు చెప్పాడు?**
   (ఎ) మణిపర్వతం (బి) ఓషధి పర్వతం (సి) చిరాయు పర్వతం

3. **ఆ పర్వతంపై వెలుగులు చిమ్ముతూ కనబడే నాల్గింటిలో విశల్యకరణి, సువర్ణకరణి, సంధానకరణి కాక మరొకటి ఏమిటి?**
   (ఎ) ప్రాణదాయిని (బి) శ్వాసకోశిని (సి) మృతసంజీవిని

4. **తమకోసం ఎవరో వస్తున్నారని గ్రహించి ఆ పర్వతం మీద వున్న ఏవన్నీ అదృశ్యమైపోగా హనుమ కోపించి, అడవులు, ఓషధులతో మొత్తం పర్వతాన్ని పెకలించిపట్టుకుని లంకకు బయలుదేరాడు?**
   (ఎ) దివ్యౌషధులు (బి) అశ్వినీదేవతలు (సి) వానరమూకలు

5. **రామలక్ష్మణులు, వానరులు ఆరోగ్యవంతులై లేచి కూర్చున్నాక, అందరూ కోలుకున్నాక హనుమంతుడు ఆ పర్వతాన్ని మోసుకుపోయి ఏం చేసాడు?**

# 76

1. **ఎవరి ఆనతి ప్రకారం వానరులు మండుతున్న కొరువులు పట్టుకుని ఆకాశమార్గంలో లంకలో ప్రవేశించి నివాసగృహాలకు, అశ్వశాలలకు, గజశాలలకు నిప్పంటించారు?**

   (ఎ) విభీషణుడు (బి) రాముడు (సి) సుగ్రీవుడు

2. **రావణుడు యుద్ధానికి పంపిన కుంభుడు, నికుంభుడు ఎవరి కుమారులు?**

   (ఎ) అతని కుమారులే (బి) విభీషణుని కుమారులు

   (సి) కుంభకర్ణుని కుమారులు

3. **యుద్ధంలో రావణుని పంపున వెళ్ళి మరణించిన ఖరుడి కుమారుని పేరేమిటి?**

   (ఎ) ధూర్తుడు (బి) ధూమ్రాక్షకుడు (సి) మకరాక్షుడు

4. **వేరే సమర్థులెవరూ కనిపించక రావణుడు మరొకసారి యుద్ధానికి పంపింది ఎవరిని?**

   (ఎ) కుంభకర్ణుని (బి) ప్రహస్తుడిని (సి) ఇంద్రజిత్తుని

5. **భూమి మీద రాక్షసుడనే వాడు మిగలకుండా సంహరించడానికి లక్ష్మణుడు ఏం ప్రయోగిస్తానన్నాడు?**

# 77

1. అంతకు మునుపు అదృశ్యుడై యుద్ధం చేసిన ఇంద్రజిత్తు అందరికీ కనబడేలా రథారూఢుడై వచ్చినప్పుడు, తన మాయతో ఎవరిని సృష్టించి తనతో రథంలో ఎక్కించుకున్నాడు?

(ఎ) మాయా రావణుని (బి) మాయాసీతను

(సి) మాయా యముడిని

2. "రామా! ఒక దుర్వార్త చెప్పక తప్పదు. మేమంతా చూస్తుండగా ఇంద్రజిత్తు సీతను చంపాడు" అని రామునితో దుఃఖిస్తూ చెప్పినది ఎవరు?

(ఎ) సుగ్రీవుడు (బి) హనుమంతుడు (సి) జాంబవంతుడు

3. "ఇంద్రజిత్తు మనలని కొంతసేపు యుద్ధం నుంచి తప్పించడానికి మాయ సీతను ప్రయోగించాడు. ఆ మాయసీతే అసలు సీత అని మీరు విచారిస్తూ కూర్చున్నారు" అంటూ విభీషణుడు–ఇదే అదనుగా ఇంద్రజిత్తు ఇప్పుడు వేగంగా ఏ ప్రదేశానికి వెళ్ళి హోమం చేస్తాడు అని హెచ్చరించాడు?

(ఎ) హిమాలయం (బి) నికుంభిల (సి) పంచవటి

4. ఇంద్రజిత్తుతో యుద్ధం మొదలుపెట్టి, అతడి హోమం పూర్తికాకుండా ఆపడానికి, ఇంద్రజిత్తు వధకై హోమం భగ్నం చేయడానికి విభీషణుడు తనతో ఎవరిని పంపమని రాముడిని అడిగాడు?

(ఎ) లక్ష్మణుడిని (బి) సుగ్రీవుడిని (సి) హనుమంతుడిని

5. తనను వధించే ఉపాయం శత్రువులకు చెప్పినందుకు ఇంద్రజిత్తు ఎవరిని తిట్టాడు?

# 78

**1. లక్ష్మణుడికి ఇంద్రజిత్తుకీ మధ్య భయంకరమైన యుద్ధం జరిగినప్పుడు లక్ష్మణుడు ఏమి అధిరోహించి వున్నాడు?**

(ఏ) వానరచోదిత రథం (బి) పెద్దవృక్షపు అగ్రభాగం

(సి) హనుమ భుజాలు

**2. "ఓ బాణమా! రాముడేగాని ధర్మాత్ముడైతే, సత్యసంధుడైతే, ఎదురులేని పౌరుషవంతుడైతే ఈ ఇంద్రజిత్తుని చంపు" అంటూ ఏ అస్త్రం వదిలి ఇంద్రజిత్తు శిరస్సుని లక్ష్మణుడు ఖండింపచేసాడు?**

(ఏ) ఐంద్రాస్త్రం (బి) ఆగ్నేయాస్త్రం (సి) బ్రహ్మాస్త్రం

**3. బాగా గాయపడిన లక్ష్మణుడు ఎవరి మీద ఆనుకుని నడుస్తూ, రామ సుగ్రీవులున్న చోటికి వచ్చి ఇంద్రజిత్తు వధ వార్తను చెప్పాడు?**

(ఏ) అంగదుడు, నీలుడు (బి) హనుమంతుడు, జాంబవంతుడు

(సి) విభీషణుడు, హనుమంతుడు

**4. లక్ష్మణుడికి, గాయపడిన ఇతర వానరులకి వైద్యం చెయ్యమని రాముడు ఎవరికి చెప్పాడు?**

(ఏ) హనుమకి (బి) ధన్వంతరికి (సి) సుషేణుడికి

**5. "నా కుమారుడు ఆమెను వధించినట్లు నటించాడు. నేను ఆమెను నిజంగానే వధిస్తాను" అంటూ ఇంద్రజిత్తు మరణం వలన కలిగిన శోక ఆగ్రహాలతో వొరలోంచి కత్తితీసి రావణుడు ఎక్కడికి వడివడిగా నడిచాడు?**

# 79

1. 'స్త్రీ వధ నీకు తగదు. నీ కోపాన్ని రాముడి మీద చూపించు. అది నీకు తగినపని' అనీ, సీతను సంహరించవద్దు అనీ రావణుడికి చెప్పింది ఎవరు?

(ఎ) మండోదరి (బి) సుపార్శ్వుడు (సి) విరూపాక్షుడు

2. రావణుడు సీతను సంహరించబోయినది ఏ రోజు?

(ఎ) కృష్ణద్వాదశి (బి) కృష్ణ చతుర్దశి (సి) అమావాస్య

3. 'అందరూ సైన్యాలతో బయలుదేరి వెంటనే యుద్ధానికి వెళ్ళండి... అతడి శరీరం తూట్లు పడేలా కొట్టండి. మీ చేతులలో బాగా నలిగిపోయిన తరువాత రేపు అతణ్ణి యుద్ధంలో వధిస్తాను' అని ఎవరు ఎవరితో ఎవరి గురించి అన్నారు?

(ఎ) వానరసేనతో రావణుని గూర్చి సుగ్రీవుడు

(బి) సేనతో హనుమ గూర్చి మహోదరుడు

(సి) రాక్షస సేనతో రాముని గూర్చి రావణుడు

4. మండుతున్న కొరివిని వేగంగా త్రిప్పితే కఱ్ఱ కనబడకుండా వృత్తాకారంగా తిరుగుతున్న మంట ఒక్కటే కనబడుతుంది. అలా వృత్తాకారంలో కనబడే మంటని ఏమంటారు. (ధనుర్ధారిగా రాముడు ధనుస్సు అగ్రభాగం మాత్రమే కనబడేలా అలా బాణప్రయోగం చేశాడట)

(ఎ) అతలా చక్రం (బి) వృత్తలేఖిని (సి) జ్వాలావృత్తం

5. భర్తలనీ, కన్నకొడుకులనీ, అన్నలనీ, తమ్ముళ్ళనీ పోగొట్టుకున్న రాక్షసస్త్రీల రోదన ధ్వనులు మిన్నుముట్టగా ఈ సర్వనాశనానికి రావణునితో బాటు తానూ కారణమని తిట్టుకున్న స్త్రీ ఎవరు?

# 80

**1.** **రావణుడు యుద్ధానికి ఎన్ని అశ్వాలను కట్టిన రథం ఎక్కి వచ్చాడు?**

(ఎ) ఏడు (బి) ఎనిమిది (సి) పది

**2.** **యుద్ధం మొదలైన కొద్దిసేపటికే రావణుడితో వచ్చిన ముగ్గురు సేనానాయకులని రావణుడు చూస్తూండగానే భయంకరంగా వధించింది ఎవరు?**

(ఎ) వానరులు (బి) హనుమ సుగ్రీవులు

(సి) విభీషణుడు, లక్ష్మణుడు

**3.** **రావణుడి రథాశ్వాలను గదతో మోది చంపింది ఎవరు?**

(ఎ) హనుమ (బి) విభీషణుడు (సి) జాంబవంతుడు

**4.** **విభీషణుణ్ణి సంహరించడానికి రావణుడు ప్రయోగించిన మహాశక్తిని బాణాలతో ఖండించి, విభీషణున్ని రక్షచేసి రావణుడు ప్రయోగించిన శక్తి వక్షస్థలంలో దిగిపోగా, చాపచుట్టలా పడిపోయింది ఎవరు?**

(ఎ) లక్ష్మణుడు (బి) రాముడు (సి) హనుమంతుడు

**5.** **లక్ష్మణుని వక్షస్థలంలో దిగిన శక్తిని పైకి లాగి విరిచేసి, ఇక వానర వీరులెవరినీ యుద్ధం చేయకుండా తను చేసే యుద్ధం చూడమన్నది ఎవరు?**

# 81

1. **"ప్రతి దేశంలోనూ భార్యలు దొరుకుతారు, బంధువులు దొరుకుతారు, సహోదరుడైన తమ్ముడు దొరికే దేశం ఏదీ లేదు" అని రాముడు ఎవరితో అన్నాడు?**

   (ఎ) హనుమంతుడు (బి) విభీషణుడు (సి) సుషేణుడు

2. **రావణుడు రథం మీద వుండగా, రాముడు నేలమీద నిలచి పోరాడడం సమంగా లేదని యుద్ధం చూస్తున్న ఎవరు అనుకున్నారు?**

   (ఎ) వానరులు (బి) దేవతలు (సి) రాక్షసులు

3. **ఇంద్రుడు ఎవరిని పిలిచి తన రథం తీసుకుని వెళ్ళి, రాముణ్ణి రథం ఎక్కించి, దేవకార్యం సాధింపచేయమన్నాడు?**

   (ఎ) తన సారధి మాతలిని (బి) కుబేరుని

   (సి) సూర్యుని సారథి అనూరుడిని

4. **రావణుడు –"రామా ఇది నీ ప్రాణం, నీ సోదరుని ప్రాణం తీస్తుంది" అంటూ ప్రయోగించింది ఏమిటి?**

   (ఎ) మహాగదను (బి) అగ్నివలయ చక్రాన్ని

   (సి) భయంకరమైన శూలాన్ని

5. **రాముడు, దేవేంద్రుడి రథం నుండి దేనిని ప్రయోగించగా, రావణుని శూలము నిస్తేజమై నేల మీద పడిపోయింది?**

# 82

1. "నువ్వు బాగా అలసిపోయావు. యుద్ధంలో ఉత్సాహం తగ్గింది. శత్రువుది పైచేయి అయింది. సారథి రథికుడి పరిస్థితిని అనుక్షణం గమనించుకోవాలి. ఎప్పుడు శత్రువును సమీపించాలో, ఎప్పుడు శత్రువు నుంచి తప్పించుకోవాలో తెలుసుకోవాలి. కొంచెం ఊపిరి తీసుకునే వ్యవధిఇస్తే మహా పరాక్రమశాలివి నువ్వు కోలుకుంటావు" అంటూ రథాన్ని యుద్ధభూమి నుంచి తప్పించి దూరంగా తీసుకువెళ్ళినందుకు ఎవరికి ఎవరు సంజాయిషీ ఇచ్చారు?
   (ఎ) రాముడికి మాతలి (బి) రావణుడికి సారథి
   (సి) సుగ్రీవునికి జాంబవంతుడు
2. ఎంత యుద్ధం చేసినా రావణుడు లొంగకపోవడంతో చింతాక్రాంతుడై వున్న రాముడి వద్దకు, ఆకాశంలోనిలచి యుద్ధంచూస్తున్న ఎవరు వచ్చారు?
   (ఎ) అగస్త్యుడు (బి) ఇంద్రుడు (సి) శివుడు
3. చింతాశోకాలను పోగొట్టేది, శత్రువులను నాశనం చేసేది, జయావహమైనది, నిత్యం జపించవలసింది ఆయన స్తోత్రంగా రామునికి ఉపదేశింపబడినది ఏమిటి?
   (ఎ) కాలభైరవస్తోత్రం (బి) హనుమాన్ చాలీసా
   (సి) ఆదిత్య హృదయం
4. రామరావణుల మధ్య ఎన్నిరోజులు రాత్రనక, పగలనక భయంకరమైన యుద్ధం జరిగింది?
   (ఎ) రెండురోజులు (బి) ఏడురోజులు (సి) పద్దెనిమిదిరోజులు
5. దేని రెక్కలలో వాయువు, ములుకులో అగ్ని సూర్యులు, బరువులో మేరు మందర పర్వతాలు అధిష్టాన దేవతలుగా వుంటారో, ఆ బాణంతో రాముడు రావణుని వధించాడు. ఆ అస్త్రం పేరేమిటి?

# 83

1. 'అన్ని శత్రుత్వాలూ మరణంతో సమసిపోతాయి. నీ నుంచి అంతిమ సంస్కారం పొందే అర్హత రావణుడికి వుంది. చెయ్యవలసిన బాధ్యత నీకుంది. నువ్వు ధార్మికుడివి. కర్తవ్యం నిర్వర్తించు - అన్నప్రబోధంతో రావణుడికి శాస్త్రోక్తంగా అంతిమ సంస్కారం చేసింది ఎవరు?

   (ఎ) రాముడు (బి) విభీషణుడు (సి) త్రిశిరస్సు

2. రావణ అంతిమ సంస్కారాలు అయ్యాక రాముడు మాతలికి అనుమతినిచ్చి రథంతో ఎక్కడకు వెళ్ళమన్నాడు?

   (ఎ) అయోధ్యకు (బి) ఇంద్రుడి వద్దకు (సి) వైకుంఠానికి

3. విభీషణుని స్వర్ణ సింహాసనంపై కూర్చోబెట్టి సువర్ణ కలశాలతో తెచ్చిన సముద్రజలాలతో రాజ్యాభిషేకం చేసింది ఎవరు?

   (ఎ) రాముడు (బి) లక్ష్మణుడు (సి) సుగ్రీవుడు

4. విభీషణుడి అనుమతి తీసుకుని లంకలో ప్రవేశించి, సీతకు తన క్షేమాన్ని, యుద్ధంలో రావణుని వధించినట్లు చెప్పి, అది విని ఆమె ఏం సందేశం ఇస్తుందో తెలుపమని రాముడు ఎవరికి చెప్పాడు?

   (ఎ) అంగదునికి (బి) హనుమంతుడికి

   (సి) సుగ్రీవపత్ని రుమకు

5. "స్త్రీకి ఇల్లుకాని, ప్రాకారాలు కాని, తెరలు కాని రక్షణకాదు. ఆమె శీలమే ఆమెకు రక్షణ. కష్టాలలో కాని, వియోగ సమయంలో కాని, యుద్ధంలోకాని, స్వయంవరంలోకాని, యాగశాలలో కాని అంతఃపురస్త్రీలు ఇతరుల కంటపడినా తప్పులేదు. ఆమెను పల్లకి వదలి కాలినడకనే రమ్మను" అని సీత గురించి రాముడు ఎవరితో అన్నాడు?

# 84

**1. విభీషణుడు వెనుక నడుస్తూండగా సీత రాముణ్ణి ఏ రీతిగా సమీపించింది?**

(ఎ) విజయగర్వంతో (బి) సిగ్గుతో ముడుచుకుపోతూ

(సి) కన్నీరు మున్నీరవుతూ

**2. మెల్లగా కళ్ళు మాత్రం పైకెత్తి ఆనందంతోనూ, ఆశ్చర్యంతోనూ రాముణ్ణి చూసిన సీతలో అంతవరకూ వున్న ఏది మాయమైంది?**

(ఎ) ఖేదం (బి) సిగ్గు (సి) రావణుని గూర్చిన భయం

**3. 'మానవుడు ఎంత శ్రమకైనా ఓర్చి అవమానం తొలగించుకోవాలి' అంటూ రాముడు ఈ యుద్ధం తన చరిత్రను రక్షించుకొనేందుకు మాత్రమేకాక, సీత కోసం కాక, మరెందుకు చేసానని అన్నాడు.**

(ఎ) వంశానికి వచ్చిన కళంకం తొలగించుకోవడానికి

(బి) రావణుడిపై పగ తీర్చుకోవాడానికి

(సి) ధర్మం స్థాపించడానికి

**4. "ఉత్తమ వంశంలో పుట్టినవాడెవడూ పరగృహంలో చాలాకాలం వున్న స్త్రీని ఆసక్తితో వెనక్కి తీసుకోలేడు. నువ్వు చాలాకాలం రావణుడి ఇంట్లో వున్నావు" అంటూ సీత మీద తనకు ఏమిలేదని రాముడు సీతతో అన్నాడు?**

(ఎ) నమ్మకం (బి) ప్రేమ (సి) ఆసక్తి

**5. "రామా! సామాన్యుడు సామాన్య స్త్రీతో మాట్లాడినట్టు మాట్లాడావు. ఇంతకాలం కలసి జీవించాక కూడా నువ్వు నన్ను అర్థం చేసుకోలేకపోతే నేను బ్రతికున్నా మరణించినట్లే" అన్న సీత, ఇదేమాట ఎవరిచేత ముందే చెప్పించి వుంటే అప్పుడే ప్రాణం వదిలేసేదాన్ని అని రాముడితో గద్గద స్వరంతో అంది?**

# 85

1. "నేను లోకం దృష్టిలో జనకుడి కూతురిని" అంటూ సీత వాస్తవానికి తానేమిటని చెబుతూ, తన జన్మనీ, తన పాతివ్రత్యాన్నీ రాముడు పక్కనపెట్టి మాట్లాడాడని అన్నది.
   (ఎ) శ్రీమహాలక్ష్మిని (బి) ఆదిపరాశక్తిని (సి) అయోనిజని

2. "మిథ్యాపవాదం బారిన పడిన నాకు ఇక జీవించాలనే కోరిక లేదు. ఇంతమంది మధ్య భర్త వదిలిన స్త్రీకి అగ్నిప్రవేశమే తగిన గతి, నాకోసం చితి పేర్చు" అని సీత ఎవరితో అన్నది?
   (ఎ) విభీషణునితో (బి) హనుమంతుడితో (సి) లక్ష్మణునితో

3. ఏ సంకోచం లేకుండా నిలువెత్తు మంటల్లో వున్న చితిలోకి దూకే ముందు సీత ప్రదక్షిణం చేసినది ఎవరికి?
   (ఎ) రాముడికి (బి) తనకు తాను ఆత్మప్రదక్షిణం
   (సి) అగ్నికి

4. "ప్రభూ! నువ్వు సర్వలోకాలకూ కర్తవు, జ్ఞానులలో శ్రేష్ఠుడివి. సర్వ సమర్థుడివి, దేవతా గణాలలో అగ్రగణ్యుడివి. ఎందుకిలా నీ గురించి నీవు ఏమీ తెలుసుకోకుండా వున్నావు? సీత అగ్నిప్రవేశం చేస్తుంటే ఎందుకు ఉపేక్ష చేస్తున్నావు?" అని దేవతలు ఎవరితో అన్నారు?
   (ఎ) శివునితో (బి) ఇంద్రునితో (సి) రామునితో

5. "నాకు తెలిసినంత వరకు నేను మానవుణ్ణి. దశరథుడి కొడుకుని. నా పేరు రాముడు. అది కాకపోతే నేనెవరినో, ఎందుకిలా వున్నానో నువ్వే చెప్పు" అని వినయంగా రాముడు ఎవరిని అడిగాడు?

# 86

1. **"మనసా, వాచా, కర్మణా నిన్ను తప్ప అన్యుణ్ణి ఎరుగదు. ఈ మైథిలి ఏ పాపమూ లేనిది, ఈ పవిత్రురాలిని స్వీకరించు. ఇది నా ఆజ్ఞ" అని రాముని ఆదేశించింది ఎవరు?**
   (ఎ) సీతను దహించని అగ్నిదేవుడు (బి) బ్రహ్మ
   (సి) పితృదేవతా రూపంలో దశరథుడు

2. **'సీత పవిత్రురాలని నాకూ తెలుసు. కానీ చిరకాలం రావణాంతఃపురంలో గడిపిన ఈమెను కనబడగానే స్వీకరిస్తే పరులపంచన గడిపిన సీతను శోధించకుండా స్వీకరిస్తే...' తనను లోకం ఏమని అంటుంది అని ముల్లోకాలకూ నమ్మకం కలగడానికే సీత అగ్నిలో ప్రవేశించినా ఉపేక్ష చేసానని రాముడన్నాడు?**
   (ఎ) అధర్మపరుడు (బి) కాముకుడు (సి) భ్రష్టాచారుడు

3. **"రామా! ఇందరు దేవతలు సంతోషించి నీకు దర్శనం ఇచ్చారు. మా దర్శనం వృధా కాకూడదు. ఒక వరం కోరుకో" అని రాముడికి వరం ఇవ్వాలని అనుకున్నది ఎవరు?**
   (ఎ) బ్రహ్మ (బి) మహేశ్వరుడు (సి) ఇంద్రుడు

4. **ఎవరు మళ్ళీ బ్రతికేలా రాముడు వరం అనుగ్రహించమని కోరుకున్నాడు?**
   (ఎ) జటాయువు (బి) వానరులు అందరూ (సి) వాలి

5. **తాము వెంటనే అయోధ్యకు వెళ్ళాలనీ, ప్రయాణపు ఏర్పాట్లు చెయ్యమనీ రాముడు విభీషణునితో చెప్పగా విభీషణుడు మనస్సులో సంకల్పించగానే ఏది వచ్చి నిలిచింది?**

# 87

1. **పుష్పక విమానంలో రాముడు సీతకు భూమిమీద తాను రావణాదులను సంహరించిన ప్రదేశాలూ అవీ చూపిస్తూ, కిష్కింధ వద్ద విమానం దింపి, సుగ్రీవుడి రాణులనూ ఇతర వానరవీరుల భార్యలనూ అయోధ్యకు ఆహ్వానింపజేసి ఎక్కించుకున్నాక, విమానం మళ్ళీ ఎక్కడ దింపారు?**
(ఎ) నేరుగా అయోధ్యలో (బి) పంపా సరస్సు దగ్గర
(సి) చిత్రకూటం వద్ద భరద్వాజాశ్రమం వద్ద

2. **అక్కడ విమానం దిగిన ఆ రోజుతో వనవాసం ప్రారంభించాక పధ్నాలుగు సంవత్సరాలు పూర్తి అయ్యి ఏ తిథి వచ్చింది?**
(ఎ) పంచమి (బి) షష్ఠి (సి) నవమి

3. **"నువ్వు వెంటనే అయోధ్యకు వెళ్ళి భరతుడికి సీతాపహరణం నుంచి రావణవధ వరకూ జరిగినది అంతా చెప్పు. బలవంతులైన మిత్రులతో తిరిగి వస్తున్నానని కూడా చెప్పు. ఆ మాటలు చెబుతున్నప్పుడు తన ముఖకవళికలు బాగా గమనించు" అని రాముడు ఎవరికి చెప్పాడు?**
(ఎ) లక్ష్మణునికి (బి) విభీషణునికి (సి) హనుమంతునికి

4. **నందిగ్రామంలో రాముని రాక గురించిన వార్త విని, సీతారామలక్ష్మణులను కలవబోతున్న సంతోషం తట్టుకోలేక భరతుడు వెంటనే ఏమయ్యాడు?**
(ఎ) ఉన్మాది (బి) స్పృహతప్పి పడిపోయాడు
(సి) ఎగిరి నాట్యం చేసాడు

5. **నందిగ్రామంలో పుష్పకవిమానం దిగిన తరువాత "నువ్వు మా నలుగురికీ అయిదవ సోదరుడివి. స్నేహం వలన మిత్రుడు, అపకారం వలన శత్రువు ఏర్పడతారు" అని ఎవరితో ఎవరు అన్నారు?**

# 88

**1. జటావిసర్జన చేసి, స్నానం చేసి, అలంకృతుడైన రాముడు, నందిగ్రామం నుంచి అయోధ్యకు పట్టాభిషేకం నిమిత్తం శత్రుఘ్నుడు ఛత్రం పట్టగా, లక్ష్మణుడు, విభీషణుడు తలొకపక్క వింజామరలు పట్టగా, దేనిమీద వెళ్ళాడు?**

(ఎ) పుష్పక విమానం (బి) భరతుని సారధ్యంలో రథం మీద

(సి) వానరముఖ్యులు మోసిన పల్లకిలో

**2. ఎనిమిదిమంది పురోహితులు శాస్త్రప్రకారం రాముడికి అభిషేకం చేసేందుకు సీతారాములను రత్నపీఠంపై కూర్చోబెట్టినది ఎవరు?**

(ఎ) వసిష్ఠుడు (బి) వామదేవుడు (సి) జాబాలి

**3. చంద్రకిరణకాంతిగల ముత్యాల హారాన్ని సీతకు ఇచ్చిన రాముడు "సీతా! ఎవరిపట్ల నీ మనస్సు ఎప్పుడూ ప్రసన్నంగా ఉంటుందో, ఎవరికి ఎప్పుడూ తేజస్సు, ధైర్యం, యశస్సు, నేర్పు, సామర్థ్యం, వినయం, నీతి, పౌరుషం, పరాక్రమం, బుద్ధి అనే గుణాలు ఉంటాయో అతనికి ఈ హారం బహూకరించు" అనగా– సీత హారాన్ని ఎవరికిచ్చింది?**

(ఎ) లక్ష్మణునికి (బి) హనుమకు (సి) భరతునికి

**4. రాముడు ఎంత నచ్చచెప్పినా యౌవరాజ్య పట్టాభిషేకానికి అంగీకరించనిది ఎవరు?**

(ఎ) భరతుడు (బి) లక్ష్మణుడు (సి) శత్రుఘ్నుడు

**5. అనేకసార్లు పౌండరీక వాజపేయాలు, అనేకరకాల యాగాలు, భూరి దక్షిణలతో వందసార్లు అశ్వమేథయాగం చేసిన రాముడు ఎన్నివేల సంవత్సరాలు భూమిని పరిపాలించి రామరాజ్యం సాగించాడు?**



# రామాయణపథం

(ప్రశ్నోత్తర మాలిక)

# సమాధానాలు

# సమాధానాలు

**రామాయణ పథం-1 సమాధానాలు**

1. (ఎ)సంక్షేప రామాయణం
2. (సి) తమసా నది
3. (బి) మగ పక్షిని
4. (ఎ)భరద్వాజుడు
5. నారదుడు

**రామాయణ పథం-2 సమాధానాలు**

1. (సి) బ్రహ్మ
2. (సి) తూర్పువైపు
3. (ఎ)అయిదు వందలు
4. (బి) సీతాయాశ్చరితం మహత్
5. సుందరకాండ

**రామాయణ పథం-3 సమాధానాలు**

1. (బి) కోసల దేశం
2. (బి) ఎనమండుగురు
3. (ఎ) సనత్కుమార మహర్షి
4. (సి) రోమపాదుడు
5. అశ్వమేధ యాగం

**రామాయణ పథం-4 సమాధానాలు**

1. (బి) ఋష్యశృంగుడు
2. (సి) దేవతలు
3. (బి) భరతుడు
4. (ఎ) అరవైవేల సంవత్సరాలు
5. మారీచుడు, సుబాహుడు (మారీచ సుబాహులు)

**రామాయణ పథం-5 సమాధానాలు**

1. (బి) హనుమంతుడు
2. (సి) ఉడుము
3. (ఎ) ఒకటిన్నర యోజనాలు
4. (ఎ) సుకేతుడు
5. బల, అతిబల

**రామాయణ పథం-6 సమాధానాలు**

1. (సి) అగస్త్యుడు
2. (సి) సిద్ధాశ్రమం
3. (సి) వామనుడిగా
4. (ఎ) మౌనవ్రతం
5. మానవాస్త్రం

**రామాయణ పథం-7 సమాధానాలు**

1. (సి) కుశనాథుడు
2. (ఎ) సత్యవతి
3. (ఎ) ఇద్దరు
4. (సి) భోగవతి
5. కేశిని, సుమతి

**రామాయణ పథం-8 సమాధానాలు**

1. (బి) దేవేంద్రుడు
2. (సి) గరుత్మంతుడు
3. (బి) దిలీపుడు
4. (సి) ఏడు
5. గంగ

## సమాధానాలు

**రామాయణ పథం-9 సమాధానాలు**

1. (ఎ) కుశప్లవనం
2. (బి) అహల్య
3. (సి) జనకుడు
4. (సి) శతానందుడు
5. శబల

**రామాయణ పథం-10 సమాధానాలు**

1. (బి) వశిష్టాశ్రమం
2. (సి) బ్రహ్మదండం
3. (సి) దేవరాతుడు
4. (బి) ఎనిమిది
5. మూడవరోజున

**రామాయణ పథం-11 సమాధానాలు**

1. (సి) కుశధ్వజుడు
2. (ఎ) సుదామనుడు
3. (బి) ఇక్ష్వాకువు
4. (సి) ఊర్మిళ
5. నిమి

**రామాయణ పథం-12 సమాధానాలు**

1. (సి) మిథి
2. (సి) మహారోముడు
3. (సి) హ్రస్వరోమ మహారాజు
4. (సి) సాంకాశ్యపురం
5. ఉత్తర ఫల్గుని నక్షత్రం

**రామాయణ పథం-13 సమాధానాలు**

1. (ఎ) భరతుడు
2. (సి) శ్రుతకీర్తి
3. (ఎ) యుధాజిత్తు
4. (బి) హిమాలయాలు
5. జమదగ్ని మహర్షి

**రామాయణ పథం-14 సమాధానాలు**

1. (బి) మనుమడు
2. (బి) తపస్సు వలన సాధించిన ఉత్తమ లోకాలను
3. (సి) మహేంద్రగిరికి
4. (సి) వరుణునకు
5. ధనుర్వేదము నందు

**రామాయణ పథం-15 సమాధానాలు**

1. (బి) లక్ష్మణుడితో
2. (ఎ) కౌసల్య వద్ద దాది
3. (బి) కైకేయి
4. (ఎ) శంబరాసురుడు
5. గూని మూపుకి

**రామాయణ పథం-16 సమాధానాలు**

1. (ఎ) అలర్కుడు
2. (సి) రెండు
3. (ఎ) కౌసల్య
4. (సి) లక్ష్మణుడు
5. సగర కుమారులు

## సమాధానాలు

**రామాయణ పథం-17 సమాధానాలు**

1. (బి) ధర్మం
2. (సి) లక్ష్మణుడు
3. (సి) విశల్యకరణి
4. (బి) వరుణుడు
5. ఒక గంప, ఒక గునపం

**రామాయణ పథం-18 సమాధానాలు**

1. (బి) నారచీరలు
2. (బి) సుమిత్ర
3. (బి) వశిష్ఠుడు
4. (బి) రథచక్రాల ఘోషలో
5. తమసా నదీతీరం

**రామాయణ పథం-19 సమాధానాలు**

1. (సి) శృంగిబేరపురం
2. (ఎ) మంత్రిపాలు
3. (బి) గుహుడు
4. (సి) కౌసల్యను
5. రాముడు

**రామాయణ పథం-20 సమాధానాలు**

1. (సి) ఎండుటాకులు
2. (బి) రాముడు
3. (ఎ) చిత్రకూట పర్వతం మీద
4. (సి) శబ్దవేధి
5. నూనెతొట్టెలో (తైలద్రోణిలో)

**రామాయణ పథం-21 సమాధానాలు**

1. (సి) అయిదుగురు దూతలను
2. (సి) వశిష్టుడు పంపిన దూతలు
3. (ఎ) గిరివ్రజ పురము
4. (ఎ) భరతునిది
5. ఇరవైకోట్లు

**రామాయణ పథం-22 సమాధానాలు**

1. (బి) మేనమామ యుధాజిత్తు
2. (ఎ) ఏడు దినములు
3. (ఎ) బంగారు ఆసనంపై
4. (బి) కౌసల్య
5. పదమూడవ రోజు

**రామాయణ పథం-23 సమాధానాలు**

1. (బి) మంథర గూర్చి శత్రుఘ్నునితో భరతుడు
2. (బి) భరద్వాజ మహర్షితో
3. (సి) ఎత్తయిన సాలవృక్షం
4. (ఎ) వశిష్ఠుడిని
5. మందాకినీ నదిలో

**రామాయణ పథం-24 సమాధానాలు**

1. (సి) రాజనీతి
2. (సి) ఇంగుదిచెట్టు తెలకపిండి
3. (సి) జాబాలి
4. (సి) ప్రాయోపవేశానికి
5. బంగారు పాదుకలు

# సమాధానాలు

**రామాయణ పథం-25 సమాధానాలు**

1. (ఎ) తనపై, సీతపై
2. (బి) భరతుడు
3. (సి) నందిగ్రామం
4. (ఎ) అవును
5. ఖరుడు

**రామాయణ పథం-26 సమాధానాలు**

1. (ఎ) అత్రి మహర్షి ఆశ్రమం
2. (సి) అనసూయ
3. (సి) విరాధుడు
4. (బి) శరభంగ ఆశ్రమ సమీపంలో
5. సుతీక్ష్ణ మహర్షి

**రామాయణ పథం-27 సమాధానాలు**

1. (ఎ) ధనుస్సుకు కట్టిన నారి విప్పి
2. (ఎ) నాలుగవ వంతు
3. (ఎ) సుతీక్షణుడితో
4. (ఎ) సీత
5. పది సంవత్సరాలు

**రామాయణ పథం-28 సమాధానాలు**

1. (సి) సుతీక్షణుడు
2. (బి) అగస్త్యుడు
3. (ఎ) అగస్త్య భ్రాతది
4. (సి) అగస్త్యుడు
5. వింధ్య పర్వతాన్ని

**రామాయణ పథం-29 సమాధానాలు**

1. (బి) రెండు యోజనాల దూరం లోని పంచవటిలో
2. (ఎ) జటాయువు
3. (బి) లక్ష్మణుడు
4. (ఎ) లక్ష్మణుడికి ఆలింగనం
5. హేమంత ఋతువును

**రామాయణ పథం-30 సమాధానాలు**

1. (సి) లక్ష్మణుడు
2. (సి) శూర్పణఖ
3. (బి) సీతను
4. (బి) పధ్నాలుగు మందిని
5. దూషణుడు

**రామాయణ పథం-31 సమాధానాలు**

1. (ఎ) చెట్లచాటు పర్వతగుహలో
2. (బి) త్రిశిరుడు
3. (ఎ) గంధర్వాస్త్రం
4. (సి) దేవేంద్రుడు
5. 72 నిముషాలలో

**రామాయణ పథం-32 సమాధానాలు**

1. (బి) జనస్థానం
2. (బి) పిశాచముఖాలున్న గాడిదలు
3. (సి) మారీచుడు
4. (సి) దండకారణ్యంలో
5. మారీచుడు

# సమాధానాలు

**రామాయణ పథం-33 సమాధానాలు**

1. (సి) పన్నెండు
2. (సి) ర
3. (బి) బంగారు లేడి
4. (బి) బ్రహ్మాస్త్రం
5. భరతుడి ప్రేరణతో

**రామాయణ పథం-34 సమాధానాలు**

1. (ఎ) సముద్రం మధ్య కొండమీద
2. (ఎ) నిద్రలో
3. (బి) ఒక చెట్టును
4. (బి) పన్నెండు నెలలు
5. దక్షిణం వైపుకు

**రామాయణ పథం-35 సమాధానాలు**

1. (బి) వింధం
2. (సి) జటాయువుకు
3. (బి) క్రౌంచారణ్యం
4. (ఎ) అయోముఖి
5. స్థూల శిరస్కుడు

**రామాయణ పథం-36 సమాధానాలు**

1. (బి) దనువు
2. (సి) ఇంద్రుడు
3. (బి) సమాశ్రయణం
4. (సి) సుగ్రీవుడు
5. మతంగ మహాముని ఆశ్రమం

**రామాయణ పథం-37 సమాధానాలు**

1. (ఎ) చిత్రకూటం
2. (బి) సప్త సాగరాలు
3. (సి) సప్తసాగర తీర్థం
4. (సి) వసంతం
5. లక్ష్మణుడు

**రామాయణ పథం-38 సమాధానాలు**

1. (బి) ఋష్యమూక పర్వతం
2. (బి) హనుమంతుడు
3. (ఎ) సన్యాసి
4. (బి) రాముడు
5. అగ్ని

**రామాయణ పథం-39 సమాధానాలు**

1. (సి) మతంగ వనం
2. (సి) నూపురాలు
3. (సి) ఋక్ష రజస్సు
4. (సి) మాయావి అనే రాక్షసునితో
5. దుందుభి

**రామాయణ పథం-40 సమాధానాలు**

1. (బి) ఏడు సాలవృక్షాలు
2. (ఎ) గజ పుష్పలత
3. (సి) తార
4. (ఎ) కాంచనమాల
5. అంగదుడుకి

# సమాధానాలు

**రామాయణ పథం–41 సమాధానాలు**

1. (బి) ప్రస్రవణ పర్వతం మీద గుహలో
2. (సి) హనుమంతుడు
3. (ఎ) పది రోజులు
4. (బి) ప్లక్షుడు – ప్రభావుడు
5. తారతో

**రామాయణ పథం–42 సమాధానాలు**

1. (సి) పల్లకి
2. (ఎ) వినతుడు
3. (ఎ) ఉత్తర దిశ
4. (సి) తన పేరు చెక్కిన ఉంగరం
5. హేమ అనే అప్సరసవి

**రామాయణ పథం–43 సమాధానాలు**

1. (ఎ) మేరు సావర్ణి
2. (ఎ) వింధ్య
3. (ఎ) ప్రాయోపవేశం
4. (ఎ) సంపాతి
5. అరుణుడి సంతతి

**రామాయణ పథం–44 సమాధానాలు**

1. (సి) సుపార్శ్వుడు
2. (బి) జాంబవంతుడు
3. (ఎ) నిశాకరుడు
4. (సి) వంద
5. జాంబవంతుడు

**రామాయణ పథం–45 సమాధానాలు**

1. (సి) పుంజకస్థల
2. (సి) ఇంద్రుడు
3. (ఎ) జాంబవంతుడు
4. (ఎ) ఒంటికాలిమీద
5. మహేంద్ర పర్వతం

**రామాయణ పథం–46 సమాధానాలు**

1. (సి) దక్షిణ
2. (బి) గుల్లగా లేకుండా
3. (ఎ) గుండెలను
4. (సి) మైనాకుడితో
5. వాయుదేవుడు

**రామాయణ పథం–47 సమాధానాలు**

1. (ఎ) సురస
2. (బి) సింహిక
3. (సి) దాక్ష్యం
4. (బి) దీర్ఘ నిశ్వాసం
5. త్రికూట పర్వత శిఖరం

**రామాయణ పథం–48 సమాధానాలు**

1. (బి) తక్షణ కర్తవ్యం
2. (బి) పిల్లి పిల్లంత
3. (సి) బ్రహ్మ
4. (బి) ప్రాకారం మీదికి ఎగిరి
5. పుష్పకం

# సమాధానాలు

**రామాయణ పథం-49 సమాధానాలు**

1. (ఎ) బ్రహ్మ
2. (ఎ) కుబేరుడు
3. (ఎ) రావణుని శయనమందిరంలో
4. (ఎ) రావణుడిని
5. మండోదరి

**రామాయణ పథం-50 సమాధానాలు**

1. (బి) అశోకవనం
2. (సి) శింశుపా వృక్షం
3. (బి) చంద్రుడు
4. (సి) గడ్డిపరకను
5. రామలక్ష్మణులు

**రామాయణ పథం-51 సమాధానాలు**

1. (ఎ) తెల్లవారడానికి ఇంకా కొద్ది సమయం ఉండగా
2. (ఎ) వంటశాలలో ప్రాతఃకాల భోజనం కోసం చంపేస్తారు
3. (ఎ) మదించిన ఏనుగుతో చెవులపిల్లి తలపడడం
4. (ఎ) త్రిజట
5. పొడవుగా వున్న తన జడతో

**రామాయణ పథం-52 సమాధానాలు**

1. (సి) శుభ శకునాలు
2. (బి) సంస్కృతం
3. (సి) రామకథ
4. (ఎ) సాముద్రిక శాస్త్రం
5. వీపుమీద కూర్చోపెట్టుకుని

**రామాయణ పథం-53 సమాధానాలు**

1. (బి) సముద్రాన్ని ఎలా దాటగలరని
2. (బి) కొంగుముడిలో దాచిన చూడామణి
3. (సి) రెండు
4. (సి) ఒక్క నెలరోజులు
5. ఎనభై వేలమంది

**రామాయణ పథం-54 సమాధానాలు**

1. (ఎ) ఇనుప గడియ
2. (బి) పంచ సేనాగ్ర నాయకులతో
3. (సి) అక్షుడు
4. (ఎ) బ్రహ్మాస్త్రం
5. ప్రహస్తునికి

**రామాయణ పథం-55 సమాధానాలు**

1. (బి) నందీశ్వరుడా లేక బాణాసురుడా?
2. (ఎ) కాలపాశం
3. (బి) విభీషణుడు
4. (ఎ) తోక
5. అగ్ని దేవుడిని

# సమాధానాలు

**రామాయణ పథం–56 సమాధానాలు**

1. (సి) మంచుముద్ద
2. (ఎ) త్రికూట పర్వత శిఖరాగ్రం
3. (సి) చారణులు
4. (ఎ) అరిష్టము
5. అంగదుడు

**రామాయణ పథం–57 సమాధానాలు**

1. (బి) జాంబవంతుడు
2. (బి) మధువనం
3. (సి) దధిముఖుడు
4. (ఎ) చూడామణి
5. ఇంద్రుడు

**రామాయణ పథం–58 సమాధానాలు**

1. (సి) రాముడు
2. (బి) కౌగిలింత
3. (బి) వాక్య కోవిదుడు
4. (ఎ) ఉత్తర ఫల్గుని
5. రాముడు

**రామాయణ పథం–59 సమాధానాలు**

1. (బి) నీలుడిని
2. (బి) ఋషభుడు
3. (బి) గంధమాదనుడు
4. (బి) మధ్యభాగం
5. మూడుభాగాలు

**రామాయణ పథం–60 సమాధానాలు**

1. (బి) నీరు ఎండిపోయేలా చేసి నడచి
2. (బి) సేనాధిపతి ప్రహస్తుడు
3. (సి) నికుంభుడు
4. (బి) విభీషణుడు
5. కుంభకర్ణుడికి

**రామాయణ పథం–61 సమాధానాలు**

1. (బి) మహాపార్శ్వుడు
2. (సి) ఇంద్రజిత్తు
3. (బి) సుగ్రీవుడు
4. (సి) పదివేల కోట్లు
5. సముద్రజలంతో

**రామాయణ పథం–62 సమాధానాలు**

1. (ఎ) శార్దూలుడు
2. (బి) శుకుడు
3. (సి) అంగదుడు
4. (ఎ) మూడురోజులు
5. నీలుడు

**రామాయణ పథం–63 సమాధానాలు**

1. (సి) ద్రుమకుల్యం
2. (ఎ) పది
3. (బి) గరుడ వ్యూహం
4. (సి) శుక సారణులు
5. విద్యుజ్జిహ్వుడు

# సమాధానాలు

**రామాయణ పథం–64 సమాధానాలు**

1. (బి) సీత
2. (బి) సరమ
3. (సి) మాల్యవంతుడు
4. (సి) విభీషణుడు
5. సువేల పర్వతం

**రామాయణ పథం–65 సమాధానాలు**

1. (ఎ) సుగ్రీవుడు
2. (బి) రాముడు
3. (సి) అంగదుడు
4. (ఎ) పుష్కర భేరీలు
5. మాయావిద్య

**రామాయణ పథం–66 సమాధానాలు**

1. (సి) ఇంద్రజిత్తు
2. (బి) సుగ్రీవుడివి
3. (సి) విభీషణుడు
4. (ఎ) సీతను
5. త్రిజట

**రామాయణ పథం–67 సమాధానాలు**

1. (బి) లక్ష్మణుడు
2. (బి) గరుత్మంతుడు
3. (సి) గరుత్మంతుడు రామునితో
4. (బి) ధూమ్రాక్షుడు
5. హనుమంతుడు

**రామాయణ పథం–68 సమాధానాలు**

1. (ఎ) అంగదుడు
2. (ఎ) హనుమంతుడు
3. (ఎ) ప్రహస్తుడు
4. (ఎ) తూర్పు
5. నీలుడు

**రామాయణ పథం–69 సమాధానాలు**

1. (సి) రావణుడి తేజస్సుకి
2. (సి) లక్ష్మణుడికి
3. (సి) హనుమంతుడు
4. (సి) హనుమంతుడు
5. లక్ష్మణుడు

**రామాయణ పథం–70 సమాధానాలు**

1. (ఎ) రాముడు
2. (బి) అనరణ్యుడు
3. (సి) రత్నకాంచన నిర్మితమైన పెద్ద చపటా
4. (బి) ఉచ్ఛ్వాస నిశ్వాసాలకు
5. వెయ్యి ఏనుగులు

**రామాయణ పథం–71 సమాధానాలు**

1. (బి) యూపాక్షుడు
2. (బి) ఎత్తయిన భవనాలు
3. (సి) రాముడు
4. (సి) బ్రహ్మ
5. యంత్రము

## సమాధానాలు

**రామాయణ పథం-72 సమాధానాలు**

1. (సి) కర్మారంభోపాయము
2. (సి) రావణుడు
3. (బి) రావణుడు
4. (బి) ఇనుముతో చేసిన మహాశూలం
5. అలంకారం వంటివారు

**రామాయణ పథం-73 సమాధానాలు**

1. (ఎ) హనుమ
2. (ఎ) సుగ్రీవుడిని
3. (ఎ) రాముడితో
4. (ఎ) లంకానగర ప్రాకారాన్ని
5. విభీషణుడిని

**రామాయణ పథం-74 సమాధానాలు**

1. (సి) త్రిశిరస్సు
2. (బి) అభిచార హోమం
3. (ఎ) బ్రహ్మాస్త్రం
4. (బి) లక్ష్మణుడితో రాముడు
5. జాంబవంతుడు

**రామాయణ పథం-75 సమాధానాలు**

1. (ఎ) విభీషణునితో జాంబవంతుడు
2. (బి) ఓషధి పర్వతం
3. (సి) మృత సంజీవిని
4. (ఎ) దివ్యౌషధులు
5. యథాస్థానంలో ఉంచి వచ్చాడు

**రామాయణ పథం-76 సమాధానాలు**

1. (సి) సుగ్రీవుడు
2. (సి) కుంభకర్ణుని కుమారులు
3. (సి) మకరాక్షుడు
4. (సి) ఇంద్రజిత్తుని
5. బ్రహ్మాస్త్రం

**రామాయణ పథం-77 సమాధానాలు**

1. (బి) మాయా సీతను
2. (బి) హనుమంతుడు
3. (బి) నికుంభిల
4. (ఎ) లక్ష్మణుడిని
5. విభీషణుడిని

**రామాయణ పథం-78 సమాధానాలు**

1. (సి) హనుమ భుజాలు
2. (ఎ) ఐంద్రాస్త్రం
3. (బి) హనుమంతుడు, జాంబవంతుడు
4. (సి) సుషేణుడికి
5. అశోకవనం వైపుకి

**రామాయణ పథం-79 సమాధానాలు**

1. (బి) సుపార్శ్వుడు
2. (బి) కృష్ణ చతుర్దశి
3. (సి) రాక్షస సేనతో రాముని గూర్చి రావణుడు
4. (సి) అతలా చక్రం
5. శూర్పణఖ

**రామాయణ పథం-80 సమాధానాలు**

1. (బి) ఎనిమిది
2. (ఎ) వానరులు
3. (బి) విభీషణుడు
4. (ఎ) లక్ష్మణుడు
5. రాముడు

# సమాధానాలు

**రామాయణ పథం-81 సమాధానాలు**

1. (సి) సుషేణుడు
2. (బి) దేవతలు
3. (ఎ) తన సారథి మాతలిని
4. (సి) భయంకరమైన శూలాన్ని
5. నిర్మలమైన శక్తిని

**రామాయణ పథం-82 సమాధానాలు**

1. (బి) రావణుడికి సారథి
2. (ఎ) అగస్త్యుడు
3. (సి) ఆదిత్య హృదయం
4. (బి) ఏడురోజులు
5. బ్రహ్మాస్త్రం

**రామాయణ పథం-83 సమాధానాలు**

1. (బి) విభీషణుడు
2. (బి) ఇంద్రుడి వద్దకు
3. (బి) లక్ష్మణుడు
4. (బి) హనుమంతుడికి
5. విభీషణుడితో

**రామాయణ పథం-84 సమాధానాలు**

1. (బి) సిగ్గుతో ముడుచుకుపోతూ
2. (ఎ) ఖేదం
3. (ఎ) వంశానికి వచ్చిన కళంకం తొలగించుకోవడానికి
4. (సి) ఆసక్తి
5. హనుమంతుడితో

**రామాయణ పథం-85 సమాధానాలు**

1. (సి) అయోనిజని
2. (సి) లక్ష్మణునితో
3. (సి) అగ్నికి
4. (సి) రామునితో
5. బ్రహ్మను

**రామాయణ పథం-86 సమాధానాలు**

1. (ఎ) సీతను దహించని అగ్నిదేవుడు
2. (బి) కాముకుడు
3. (సి) ఇంద్రుడు
4. (బి) వానరులు అందరూ
5. పుష్పక విమానం


**రామాయణ పథం-87 సమాధానాలు**

1. (సి) చిత్రకూటం వద్ద భరద్వాజాశ్రమం వద్ద
2. (ఎ) పంచమి
3. (సి) హనుమంతునికి
4. (బి) స్పృహతప్పి పడిపోయాడు
5. సుగ్రీవునితో భరతుడు

**రామాయణ పథం-88 సమాధానాలు**

1. (బి) భరతుని సారథ్యంలో రథం మీద
2. (ఎ) వసిష్ఠుడు
3. (బి) హనుమకు
4. (బి) లక్ష్మణుడు
5. పదకొండు వేల సంవత్సరాలు

Ramayana Patham (Prasnottara Maalika)
By Sudhama



## సుధామ

కవిగా, రచయితగా, సమీక్షకునిగా,
కార్టూనిస్టుగా, కాలమిస్టుగా, పజిల్స్ నిర్మాతగా,
వక్తగా,విశ్రాంత ఆకాశవాణి కార్యక్రమ నిర్వహణాధికారిగా
తెలుగు సాహిత్యలోకానికి పరిచితులు

సుధామ, జి-12, సాదత్ టవర్స్,
పద్మావతి అపార్ట్‌మెంట్స్, సలీంనగర్ కాలనీ,
మలక్‌పేట, హైదరాబాద్ - 500 036
తెలంగాణ, సెల్ : 98492 97958
sudhama60@yahoo.com

### ముద్రిత రచనలు

మేం (కవితా సంకలనం)
(మిత్రుడు డా॥ నాగినేని భాస్కరరావుతో కలిసి) 1974
అగ్నిసుధ (కవితా సంకలనం)1990
సం.సా.రా.లు (సంస్కృతి-సాహిత్యం-రాజకీయాలు)
2004లో తెలుగు విశ్వవిద్యాలయం సాహితీ పురస్కారం పొందిన గ్రంథం
(ఆంధ్రభూమి దినపత్రిక, ఎడిట్ పేజి మిడిల్ కాలమ్ వ్యాసాలు) 2001
మనసు పావన గంగ (ఆకాశవాణి, దూరదర్శన్ లలో ప్రసారమయిన పాటలు) 2010
చిత్రగ్రంథి (కవితా సంకలనం) 2011
కవికాలమ్ (ఆంధ్రప్రభ దినపత్రికలో వచ్చిన కవితాత్మక కాలమ్) 2011
పూతరేకులు (జోక్స్‌బాక్స్) 2012